విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం 28 నవంబర్ 2022



# అరకులోయ మాడగడ మోఘాల కొండకు పెరుగుతున్న ఆదరణ





అరకులోయ, నవంబర్ 27, ప్రభాతవార్త

పర్యాటక కేంద్రమైన అందాల అరకులోయ పర్యాటకులతో రద్దీగా మారింది. గత కొద్ది రోజులుగా అరకులోయను మంచు దుప్పటి కప్పివేయడంతో ఆ అందాలను తిలకించడానికి సందర్శకులు వేల సంఖ్యలో ఇక్కడకు చేరుకుంటున్నారు. ప్రస్తుత సీజన్‌లో అరకులోయ తన అందచందాలతో పర్యాటకులను ఇట్టే ఆకర్షిస్తోంది. దీనికి తోడు పాలసముద్రాన్నితలపించే మాడగడ కొండ పాలసముద్రాన్ని తలపించే అందాన్ని సొంతం చేసుకోవడంతో, అక్కడు పర్యాటకులు బారులు తీరుతున్నారు. రోజు రోజుకు మాడగడ హిల్‌కు పర్యాటకుల ఆదరణ పెరుగుతుంది. మాడగడ మోఘాల కొండ అందాలు పర్యాటకులను కట్టి పడేస్తున్నాయి. ముందు రోజు రాత్రే మాడగడ కు పర్యాకులు అక్కడకు చేరుకుంటుండడంతో ఆ ప్రాంతం వద్ద పర్యాటకుల రద్దీ పెరిగింది. పర్యాటక వాహనాలు సంఖ్య పెరుగుతున్నాయి. ముఖ్యంగా మాడగడ హిల్ వద్ద దర్శనమిస్తున్న మోఘాలు ఒక వైపు పరా ్యటకులను ఆకర్షిస్తుంటే, మరోవైపు అక్కడ ఉదయించే సూర్యోదయం చూపురులను కట్టిపడేస్తుంది. మొత్తంగా చూసుకుంటే అరకులోయ పర్యాటకంలో మాడగడ హిల్ అందాలు మరో అద్భుతమంగా నిలిచింది. వీకెండ్‌లో పర్యాటకులతో అరకులోయ సందడి చేస్తూ దర్శనమిస్తుంది.

# ఏపీలో సాగుతున్నది రాజ్యాంగబద్ధ పాలన!

## తెలుసుకోవయ్యా.. చంద్రం!-ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాలన ఇంత సజావుగా.. జనరంజకంగా, రాజ్యాంగబద్ధంగా సాగుతుండగా... అరాజక పాలన సాతుతోందని ప్రతిపక్ష నాయకుడు తన బహిరంగ లేఖలో ఆరోపించడం అఖిలాంధ్ర ప్రజానీకాన్ని అవమానించడమేనని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. భారత రాజ్యంగ దినోత్స వం సందర్భంగా ప్రజలకు బహిరంగ లేఖరాసిన తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు నిజానికి వారికి ఇప్పుడు ఆలస్యంగానైనా క్షమాపణ చెప్పాలనే డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిగా తన చివరి హయాంలో విభజిత ఆంధ్రప్రదేశ్‌ను కొత్త పునాదులతో బలోపేతం చేయాల్సి కుప్పం ప్రతినిధి తన ఏకపక్ష నిర్ణయాలతో ఐదేళ్లూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని చెప్పారు. పారదర్శక పాలనకు తిలోదకాలిచ్చారు. విభజనతో బక్కచిక్కిన ఏపీని ఆర్థికంగా, సామాజికంగా మరింత బలహీనం చేసి పోయారని అన్నారు. అధికారం ఇచ్చిన నేలకు ఇంత అన్యాయం చేసిన మాజీ సీఎం తన బహిరంగ లేఖలో భారీ అబద్ధాలాడడం దిగ్భ్రాంతి కలిగిస్తోందని చెప్పారు. రాష్ట్రంలో సాగుతున్నది ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదం అని ఆయన ఈ లేఖలో ఆరోపించడం దయ్యాలు, వేదాలు, వల్లిస్తున్నట్లుందని చెప్పారు. ఉగ్రవాదం అంటే ప్రభుత్వం, రాజ్య వ్యతిరేకశక్తులు ప్రజలందరినీ మిగతా11లో

# అనంతగిరి ఘాట్ రోడ్డు టైడాలో బస్సు దగ్ధం

## పర్యాటకులు సురక్షితం



అనంతగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకు పర్యాటకంలో ఆదివారం విషాదం చోటుచేసుకుంది. విజయనగరం జిల్లా చిల్లూరు గ్రామానికి చెందిన 24మంది పర్యాటకులు ప్రయాణిస్తున్న పర్యాటక బస్సు అనంతగిరి ఘాట్ రోడ్డు తైడ వద్ద షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరిగినప్పటికీ పర్యాటకుల లగేజీతో పాటు బస్సు పూర్తిగా మంటల్లో దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎస్.కోటకు చెందిన ఫైర్ స్టేషన్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకుని మంటలను అదుపు మిగతా11లో

# గెలుపే లక్ష్యం..

# 2024లో వైసీపీ జెండా ఎగరాల్సిందే

## పనిచేయని ఎమ్మెల్యేలకు ఝలక్

## కొత్తవారికి టిక్కెట్లు-సర్వేల ఆధారంగానే

## కొలమానం-జగన్ వ్యూహాత్మక ఎత్తుగడ



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యం. పనిచేసే వారికి టిక్కెట్లు... వివిధ సర్వేలు ఆధారమే కాదు... నిఘా వర్గాలను పరిగణనలోకి తీసుకుంటాం. ఎమ్మెల్యేలైనా పనితీరు మార్చుకోవాల్సిందే. పనితీరు మార్చుకోలేని ఎమ్మెల్యేలను ఉపక్షేంచేది లేదు. వారి స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పిస్తాం అంటూ సీఎం జగన్మోహన్‌రెడ్డి స్పష్టంచేసినట్టు విశ్వసనీయ సమాచారం. పనిచేయని వారిని పీకేసీ కొత్త వారికి ఛాన్స్ ఇస్తామంటున్నారు వైఎస్సార్‌సీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి. నిధులు లేవు.. విధులు లేవు.. వీధుల్లోకి వెళ్తే ప్రజలువేస్తున్న ప్రశ్నలకు తమ వద్ద సమాధానాలు లేవు. ఈ విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్ని హెచ్చరికలు పంపినా ఇంతకంటే పనిచేయడం తమ వల్ల కాదని, అసలు సాధ్యమయ్యే పనికాదంటూ కొందరు ఎమ్మెల్యేలు తేల్చి చెబుతున్నారు. కనీసం వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు ఉన్న గౌరవం కూడా ప్రజలు తనకు ఇవ్వడం లేదని వైకాపా ప్రజాప్రతినిధులు వాపోతున్నారు. తమపై పర్యవేక్షకులను నియమిస్తే అది పార్టీకి అంతిమంగా నష్టం చేకూరుతుందని కొందరు ఎమ్మెల్యేలు బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తుండడం గమనార్హం.

### 175 సీట్లలో గెలివాల్సిందే..

175 సీట్లకు 175 సీట్ల సాధనే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి గత కొంతకాలంగా పార్టీ ఎమ్మెల్యే, ఎంపీలకు దిశానిర్ధేశం చేశారు. అందుకు తగ్గట్టుగా ఇప్పటికే తాడేపల్లిలో వర్క్‌షాప్ నిర్వహించి ఆదిశగా కార్యాచరణ ప్రకటించారు. అయితే ఆ దిశగా కొందరు ఎమ్మెల్యేలు, ఎంపీలు పనిచేస్తున్నట్టు అధిష్టానం ఇప్పటికే గుర్తించింది. రాష్ట్రంలో ప్రభుత్వం, పార్టీ పరిస్థితిపై ఐప్యాక్ బృందం, మరో వైపు ప్రైవేటు సర్వే సంస ్థలు, ఏజెన్సీలు, ప్రభుత్వ నిఘా వర్గాల నుంచి నిత్యం సమాచారాన్ని అధిష్టానం సేకరిస్తోంది. రెండు నెలల క్రితం జరిగిన వర్క్‌షాపు తరువాత జగన్ ఎమ్మెల్యేలకు రెండు నెలల సమయమిచ్చారు. అయినా కొందరిలో కనీసం మార్పు రాకపోవడంతో పార్టీలో ప్రక్షాళన మొదలెట్టారు అధినేత జగన్మోహన్‌రెడ్డి. ఇందులో భాగంగా ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 8 జిల్లాల్లో పార్టీ అధ్యక్షులను మార్చారు. రీజనల్ కో ఆర్డినేటర్లుగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి, కొడాలి నాని, అనిల్ కుమార్ యాదవ్‌లను మార్చేశారు. అయితే వీరిలో కొందరు స్వచ్ఛందంగా పదువులు వుదులుకోగా మరికొందర్ని అధిష్టానమే బలవంతంగా రాజీనామా చేయించినట్టు తెలుస్తోంది.

### ఎమ్మెల్యేలపై ప్రత్యేక దృష్టి

క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు, సంక్షేమం కార్యక్రమాల ప్రచారంలో కొందరు ఎమ్మెల్యేలు ప్రజలకు వివరించడంలో ఘోరంగా విఫలమయ్యారంటూ వస్తున్న ప్రచారంపై సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. గత కొన్ని రోజులుగా పార్టీ కీలక నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డిలతో జగన్మోహన్‌రెడ్డి చర్చిస్తూ పార్టీ అభ్యర్థుల మార్పుపై చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. పనితీరు మార్చుకోక పోతే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చేది లేదని ఇప్పటికే జగన్ ఎమ్మెల్యేలకు అల్లిమేటమ్ జారీ చేశారు. ఇందులో భాగంగా గత సెప్టెంబర్‌లో జరిగిన వర్క్ షాపులో 27 మంది ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు కూడా. ఈమేరకు గత కొన్ని రోజులుగా రాష్ట్రం లోని పలు జిల్లాల్లో రీజనల్ కో ఆర్డినేటర్లు నియోజకవర్గాల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించి అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల పార్టీ అభ్యర్థుల ప్రకటన చేస్తున్నారు. ఐప్యాక్ బృందం ఇచ్చే నివేదికలతోపాటు, ఇంట ెలిజెన్స్ వర్గాలు అందిస్తున్న సమాచారాన్ని క్రూడీకరించి తుది నిర్ణయాలు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. అయితే ఇంత జరుగు తున్నా పనితీరు మార్చుకోని ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో పార్టీ పర్యవేక్షకులను మిగతా11లో

# అయ్యప్ప భక్తులకు తప్పిన పెను ప్రమాదం

## - ఒంగోలు వద్ద ప్రమాదానికి గురైన బస్సు - ఆరుగురికి తీవ్రగాయాలు

## - ఉలిక్కిపడ్డ డి.ఎల్.పురం - ఊపిరి పీల్చుకున్న కుటుంబ సభ్యులు

నక్కపల్లి, నవంబర్ 27,ప్రభాతవార్త

శబరిమల వెళ్లేందుకు మండలంలోని డి.ఎల్.పురం గ్రామానికి చెందిన అయ్యప్పస్వామి మాలాధారణ ధరించిన భక్తులు ప్రయాణిస్తున్న బసు ్సకు పెద్ద ప్రమాదం సంభవించింది. డిఎల్‌పురం గ్రామానికి చెందిన అయ్యప్ప దీక్షాపరులు విజయవాడకు చెందిన ఓ ప్రైవేటు ట్రావెల్ ్స బసు ్సలో ఇడిముడులు అనంతరం గ్రామం నుంచి కుటుంబ సభ్యులతో కలిసి శనివారం





మధ్యాహ్నం శబరిమలకు బయలుదేరారు. బయలుదేరిన 12 గంటలకే ఒంగోలు వద్ద తెల్లవారుఝాము సమయంలో వైద్యకళాశాల వద్ద ఆగి ఉన్న ఒక లారీని ట్రావెల్ బస్సు ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. విజయవాడ వద్ద భిక్ష చేసిన డిఎల్ పురం, నెల్లిపూడి, గునిపూడి ప్రాంతాలకు చెందిన 31 మంది దీక్షా పరులతో పాటు వారి కుటుంబ సభ్యులు ఈ బస్సులో ఉన్నారు. మంచి నిద్రలో ఉన్న సమయంలో ఒక్కసారిగా ఈ ప్రమాదం చోటుచేసుకోవడంతో ఎవరికి వారు ఆందోళనకు గురయ్యారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకోవడం, వివరాలు సేకరించి హుటాహుటిన మెరుగైన చికిత్స కోసం ఒంగోలు మిగతా11లో

# వైసీపీలోకి 'గంటా'..!

## దక్కిన హామీ ఏంటో...-ఆయన చేరితే... మాజీ మంత్రి ముత్తంశెట్టి రూట్ ఎటువైపు?-వైసీపీలోకి ఖాయమైన గంటా ఎంట్రీ

(ప్రభాతవార్త-విశాఖపట్నం)





రెండేళ్ళ నుంచి ఇదిగో వస్తున్నారు.. అదిగో వస్తున్నారు.. ఇప్పుడు పార్టీలో జాయిన్ అవుతున్నారంటూ 'గంటా శ్రీనివాసరావు' విషయంలో ప్రచారం మాత్రం బాగానే జరుగుతూ వచ్చింది. ఇప్పటివరకూ ఏమో కానీ... ప్రస్తుతం మాత్రం దాదాపు 'గంటా' చేరిక అవుననే అనిపిస్తోంది. పరోక్షంగా గంటా రాకను వైఎస్సార్‌సీపీ అధినాయకులు నిర్ధారించారు కూడా. వైసీపీ ముఖ్య నేతలతో గంటా చర్చల తరువాతనే తుది నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో ఇప్పుడు విశాఖ రాజకీయాల్లో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అంశం హాట్‌టాపిక్‌గా మారింది. ఆయన ఆలోచనలు ఏంటనే చర్చ మొదలైంది. మంత్రిగా ఉన్న సమయంలో గంటా వైసీపీలోకి రావటాన్ని అవంతి శ్రీనివాస్ వ్యతిరేకించారు. గంటా పైన ఫైర్ అయ్యారు కూడా. ఇప్పుడు వైసీపీ లోకి గంటా చేరిక లాంఛనమే. అవంతి వైసీపీలోనే ఉంటారా? వేరే ఆలోచన చేస్తారా? అనేది వైఎస్సార్‌సీపీ ముఖ్యుల మదిలో మెలుగుతున్న అంశం.

ఇప్పుడు తన సన్నిహితులకు అవే విషయాలను షేర్ చేశారు. విశాఖ కేంద్రంగా పరిపాలనా రాజధానితో వైసీపీ అడుగులు వేస్తున్న వేళ... వైజాగ్ సిటీ కేంద్రంగా గంటా నిర్ణయం టీడీపీకి ప్రతికూలంగా మారనుంది. గంటా శ్రీనివాసరావు వైసీపీలో చేరితే ఆయనకు భీమిలీ సీటు పైన చర్చ జరిగినట్లు తెలుస్తోంది. టీడీపీ నుంచి గంటాతో పాటుగా మరో ముగ్గురు విశాఖ కీలక నేతలను వైసీపీలోకి తీసుకొచ్చే విధంగా నిర్ణయం జరిగినట్టు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం భీమిలీ నుంచి మాజీ మంత్రి అవంతి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గంటా శ్రీనివాసరావు 2014 ఎన్నికల్లో టీడీపీ నుంచి భీమిలి నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచి మంత్రి అయ్యారు. 2019 ఎన్నికల్లో భీమిలీ స్థానం దివంగత నేత సబ్బంహరి టీడీపీకి కేటాయించింది. గంటా విశాఖ నార్త్ నుంచి గెలుపొందారు. అవంతి శ్రీనివాసరావు వైసీపీలో చేరి 2019 ఎన్నికల్లో భీమిలీ నుంచి గెలిచి మంత్రి పదవి దక్కించుకున్నారు.

### వైసీపీ నుంచి గంటాకు దక్కిన హామీ!

గంటా చాలా రోజులుగా వైసీపీ ముఖ్య నేతలతో టచ్‌లో ఉన్నారు. వైసీపీలోకి ఎంట్రీకి ముందే తనకు పార్టీలో లైన్ క్లియర్ చేసుకున్నారు. సమీప రాజకీయాల్లో చోటు చేసుకునే పరిణామాల పైన చర్చలు చేశారు.

### గంటా ఎంట్రీతో ముత్తంశెట్టి ఏటువైపు!

గంటా శ్రీనివాసరావు, అవంతి శ్రీనివాస్ ఇద్దరూ ప్రజారాజ్యంలో కలిసి పని చేశారు. ప్రజారాజ్యం కాంగ్రెస్‌లో విలీనం తరువాత గంటా నాటి సీఎం కిరణ్ కేబినెట్‌లో మంత్రి అయ్యారు. రాష్ట్ర విభజన మిగతా11లో

### కారు ఢీకొట్టిన ఘటనలో

# ముగ్గురు మృతి

## పలుమార్లు మృతుల బంధువులు

## జాతీయ రహదారి దిగ్బంధం



యలమంచిలి, నవంబర్ 27 ప్రభాతవార్త

యలమంచిలి మండలంలో రేగుపాలెం పురుషోత్తపు, పోతిరెడ్డిపాలెం దగ్గర జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనపై సిఐ షేక్ గపూర్ అందించిన వివరాల ప్రకారం కిర్లంపూడికి చెందిన మొల్లేటి శివాజీ (40), భీశెట్టి కుమారి (38)లు పిసినికాడ తమ బంధువుల ఇంటికి ఒక కార్యక్రమానికి హాజరై ఆదివారం సాయంత్రం పిసినికాడ నుంచి కిర్లంపూడికి తిరుగు ప్రయాణమవ్వగా యలమంచిలి మండలం రేగుపాలెం జంక్షన్ దాటిన తర్వాత పోతిరెడ్డిపాలెం సమీపంలో పెట్రోల్ బంక్ వద్ద రోడ్డు పక్కన నడుస్తూ ఉండగా అదే విధంగా పిఎన్ఆర్ పేటకు చెందిన ఎడ్ల గోవింద్ (50) తన వ్యక్తిగత పనులపై యలమంచిలి వచ్చి స్కూటీపై తన స్వగ్రామమైన పీఎన్‌ఆర్‌పేటకి వెళ్తుండగా వైజాగ్ నుంచి శ్రీహరిపురం వెళ్తున్న కారు పక్కన గల వాహనాన్ని తప్పించేప్రయత్నంలో ముందుగా స్కూటీని ఢీకొట్టి తర్వాత పాదచారులిద్దరినీ మిగతా11లో

### ఇంటిరీయమ్ ఆర్డర్ అంటూ...

# అనకాపల్లి, ఫూల్‌బాగ్‌లో దౌర్జన్యకాండ!

## దేవస్థానానికి చెందిన భూమి తమదంటూ బోర్డులు ఏర్పాటు -అంతకుముందు వున్న బోర్డులను తొలగించడంపై శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం అధికారులు, ట్రస్టుబోర్డు సభ్యులు ఆగ్రహం -ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు, పొద్దుపోయే వరకూ అక్కడే -పోలీసుల సహాయంతో ప్రస్తుతానికి సద్దుమణిగిన వైనం



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం దత్తత దేవాలయమైన అంబికాబాగ్, శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి దాఖలుపడిన విలువైన స్థలం. అనకాపల్లి, ఫుల్‌బాగ్‌లో వున్న ఖరీదైన స్థలం.. కోట్లాది రూపాయల విలువైన 29.71 ఎకరాల స్థలం మూడున్నర దశాబ్దాలుగా కోర్టువివాదాల్లో మగ్గింది. మూడు నెలల క్రితం ఆ దేవస్థానానికి అనుకూలంగా తీర్పు వెలువడింది. తీర్పు నేపథ్యంలో శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఈఓ శిరీషా, దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో ఆ ఫూల్‌బాగ్‌లో వున్న 29.71 ఎకరాల భూమికి ఫెన్సింగ్ సైతం ఏర్పాటు చేసి, దేవస్థానం భూమిగా బోర్డులను సైతం ఏర్పాటు చేశారు. హఠాత్తుగా ఆదివారం ఆ భూమి మాదీ మిగతా11లో

# ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు




అల్లిపురం, నవంబర్ 27, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సంక్షేమ సంస్థ ఏర్పాటు చేసిన ప్రథమ స్థాయి మహాజన సభను ఉద్దేశించి రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఈ విధంగా అన్నారు. ఉద్యోగులకు ప్రభుత్వం అండగా వుంటుందన్నారు. ఒకేసారి లక్ష 35వేల ఉద్యోగాలు ఇవ్వడం ద్వారా చరిత్ర నెలకొల్పామని, గ్రామ వార్డు సచివాలయాలు సీఎం జగన్మోహన్‌రెడ్డి మానస పుత్రికలు ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు భాగస్వాములు కావడం ద్వారా సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికి ఆదర్శంగా నిలవడం గర్వకారణమని ఆయన అన్నారు. అనంతరం ఉద్యోగుల సంక్షేమ సంస్థ లోగో ఆవిష్కరించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడుతో పాటు మంత్రులు బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్, జోగి రమేష్, ప్రభుత్వ సలహాదారు ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, నవరత్నాల కమిటీ వైస్ ఛైర్మన్ నారాయణమూర్తి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పాయకరావుపేటలో ఆక్రమణదారుల దురాక్రమణలు

## 35వేల జనాభాను ఇబ్బందిపెడుతున్న 200 మంది ఆక్రమణదారులు

## మెయిన్‌రోడ్ విస్తరణ సుమారు 8 కోట్లు మంజూరు

## ఐదేళ్ళైన మొదలుపెట్టని పనులు



పాయకరావుపేట, నవంబర్ 27 ప్రభాతవార్త

పాయకరావుపేటలో ఆక్రమణ దారుల దురాక్రమణలు మెయిన్‌రోడ్ విస్తరణకు అడ్డంకిగా మారాయి. పాయకరావుపేట మెయిన్‌రోడ్ విస్తరణకు నిధులు మంజూరై ఐదేళ్ళు గడచింది. కేవలం పాలకుల వైఫల్యం కారణంగానే మెయిన్‌రోడ్ విస్తరణ పనులు ఇంతకాలం నిలిచి పోయాయి. కుంటిసాకులతో మెయిన్‌రోడ్ విస్తరణ జాప్యం చేస్తున్నారు తప్ప నిజంగా అధికార పార్టీ ఎమ్మెల్యే తలుచుకుంటే ఈ రోడ్డుపనులు చేపట్టడం ఎంతసేపని అదిగో ఇదిగో విస్తరణ అంటూ అధికారపార్టీనేతలు పేపర్‌స్టేట్‌మెంట్లు ఇచ్చి రోడ్డును చూసుకుంటూ పోతున్నారేగాని రోడ్డు విస్తరణకు అడ్డంకిగా మారిన ఆక్రమణలను ఏవిధంగా తొలగించి ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను ఏవిధంగా తీర్చాలన్న కనీస ఆలోచన లేకుండా పోతుంది. పాయకరావుపేటలో సుమారు 200 మంది మెయిన్‌రోడ్‌ను ఆక్రమించుకోవడం వల్ల పేట పట్టణంలో ఉన్న 35వేల మంది జనాభా ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. వివరాలలోనికి వెళితే పాయకరావుపేట మెయిన్‌రోడ్ గౌతమ్ జంక్షన్ వద్దనుంచి వైజంక్షన్ వరకూ సుమారు రెండు కిలోమీటర్లు



పొడవు ఉంటుంది. ఈ మెయిన్‌రోడ్ విస్తరణ పనులు చేపట్టేందుకు 2017-18లో అప్పటి ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆర్‌అండ్‌బి రోడ్డుగా ఉన్న పాయకరావుపేట మెయిన్‌రోడ్‌ను కూడా పరిధిలోనికి తీసుకువచ్చి సుమారు 5 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారు. అంతేకాక వెంటనే పనులు ప్రారంభించారు. సుమారు 15 రోజుల పాటు మెయిన్‌రోడ్ విస్తరణ పనులు చురుగ్గాసాగాయి. ఆ సమయంలో చిల్లర వర్తకసంఘం పేరిట ఆక్రమణదారులు అప్పటి ఎమ్మెల్యే అనితకు వ్యతిరేకంగా ఉన్న ఒక టిడిపి నాయకుడు ద్వారా కోర్టులో స్టే తెచ్చుకున్నారు. దీంతో విస్తరణ పనులు నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా వాస్తవానికి రోడ్డు ఆక్రమణదారులు దురాక్రమణలకు సైతం పాల్పడ్డారు. ఒక ఆక్రమణదారుడు ఒక సైట్ ఆక్రమించుకోవడమే కాకుండా రెండు మూడుచోట్ల ఆక్రమించుకుని ఆప్రాంతంలో బడ్డీలు పెట్టి వేరొకరికి అద్దెకు కూడా ఇచ్చారు. ఆక్రమణ చేయడమే తప్పంటే ఆమ్రణదారులు మరింతగా రెచ్చిపోయి ఇలాంటి దురాక్రమణలకు పాల్పడ్డారు. ఇలాంటివారు సైతం తమ బంధువుల పేర్లు చెప్పికోర్టులో కేసువేసి స్టే తెచ్చుకున్నారు. అప్పట్లో ఎమ్మెల్యే అనిత ఆక్రమణదారులు స్టే తెచ్చుకున్న తర్వాత మెయిన్‌రోడ్ విస్తరణపై దృష్టిసారించలేదు. వైసీపీ ప్రభుత్వం 2019లో అధికారంలోనికి వచ్చింది. రోడ్డు విస్తరణ సమస్యను ఎమ్మెల్యే గొల్లబాబూరావు దృష్టికి ప్రజలు తీసుకువెళ్ళారు. ఎమ్మెల్యే అదిగో చేస్తాం ఇదిగో చేస్తాం అంటూ కాలయాపన చేసారుతప్ప మెయిన్‌రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలన్న తపన ఆయనలో కనిపించలేదు. సుమారు 6నెలల క్రితం అధికారపార్టీనేతలు మెయిన్‌రోడ్ విస్తరణపై దృష్టిసారించి ఆక్రమణదారులకు వ్యతిరేకంగా స్టే తీసుకువచ్చారు. కోర్టు ఆక్రమణదారులకు ప్రత్యామ్నాయం చూపించి విస్తరణ పనులు చేపట్టుకోమని చెప్పింది. కోర్టుచెప్పి ఆరు నెలలు గడుస్తున్నా ఆక్రమణదారులకు ప్రత్యామ్నాయం చూపించే విషయంలో అధికారపార్టీ కాలయాపన చేస్తుండటం వల్లే మెయిన్‌రోడ్ విస్తరణ పనులు తిరిగి ప్రారంభంకాలేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆక్రమణదారులకు బలమైన బీజేపీనాయకుడు అండ ఉండటం ఆ నాయకుడిని ఢీకొట్టి రోడ్డు విస్తరణ పనులు చేయాల్సి ఉందని ఆనాయకుడు అధికారపార్టీకి సహకరించక పోవడంవల్లే విస్తరణ పనులు ఆలస్యం అవుతున్నాయని ఆరోపణలు వెళ్ళువెత్తుతున్నాయి. ఇటీవల ఎమ్మెల్యే గొల్లబాబూరావు, అనకాపల్లి ఎంపి సత్యవతి మెయిన్‌రోడ్ విస్తరణ పనులు త్వరలో మొదలు పెడతామని మెయిన్‌రోడ్డును పరిశీలించి హామీ ఇచ్చారు. ప్రస్తుతం రోడ్డువిస్తరణకు 8కోట్లు రూపాయలు మంజూరు అయినట్లు తెలిసింది. ఐదేళ్ళుగా ఆగిపోయిన ఈ మెయిన్‌రోడ్ విస్తరణ పనులకు మోక్షం కలిగించాలని ప్రజలు కోరుతున్నారు. ఆక్రమణదారులు కూడా అత్యాసకు పోకుండా ఆక్రమణ స్థలాలకు ప్రత్యామ్నాయం పొందడం న్యాయసమ్మతమేగాని కొంతమంది ఒకటి రెండు స్థలాలు దురాక్రమణ చేసి ఆ స్థలాలు కూడా ప్రత్యామ్నాయం చూపమని అడగడం న్యాయబద్ధం కాదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అధికారులు నిజమైన ఆక్రమణదారులను గుర్తించి దురాక్రమణలను ఆక్రమణదారుల జాబితాలో నుంచి తప్పించాలని మెయిన్‌రోడ్ విస్తరణ పనులు త్వరితగతిన మొదలయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రామ్ దేవ్ బాబా స్త్రీలకు క్షమాపన చెప్పాలి

## ఐద్వా - డిమాండ్



అరకులోయ, నవంబర్ 27, ప్రభాతవార్త

మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన రామ్‌దేవ్ బాబా స్త్రీలకు తక్షణమే క్షమాపన చెప్పాలని ఐద్వా డిమాండ్ చేసింది. ఆదివారం యండపల్లివలస గ్రామంలోని ఏపిఆర్ కళాశాలలో హింస, అత్యాచారాలు పై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి ప్రభావతి, వివి జయ మాట్లాడుతూ మహిళల పట్ల రామ్ దేవ్ బాబా చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని, స్త్రీలకు క్షమాపన చెప్పాలని డిమాండ్ చేసారు. స్త్రీలను దేవతలుగా పూజించే దేశమని ఒక వైపు చెబుతూ, స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువు తీరుతారని పురణాలు చెప్పాయని చెప్తూ, మరోవైపు రోజు వారి ప్రముఖులు అనుకున్న వారే స్త్రీల పట్ల, స్త్రీల వస్త్ర ధారణ పట్ల విపరీత వాఖ్యలు చేయడం యావత్ స్త్రీ లోకాన్ని అవమానించడమే నని ఆమె అన్నారు. ఇటీవల గరికిపాటి నరిసింగరావు స్త్రీలు కప్పుకొని తిరగాలని విప్పుకొని చూపిస్తున్నారని అసభ్యకరంగా మాట్లాడిన వ్యాఖ్యలు మరువక ముందే మరో వైపు రామ్‌దేవ్ బాబా స్త్రీలు విప్పుకున్నా అందంగానే ఉంటారని అసభ్యకర వ్యాఖ్యలు చేయడం స్త్రీ జాతిని అవమానించడమేనన్నారు. తక్షణమే వారు స్త్రీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజలు ఆకలి, నిరుద్యోగం లాంటి అనేక సమస్యలతో సతమతమవుతుంటే మహా ప్రభుద్దులకు అవేవి పట్టడం లేదని మండి పడ్డారు. దేశంలో పురుషాదిక్యత, స్త్రీలను చులకనగా చూసేవారు స్త్రీ వస్త్రా దారణ చుట్టే తిరుగుతూ వారి పైశాచికత్వాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. రామ్ దేవ్ బాబాకు ఈ పైత్యంతోనే స్త్రీల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతున్నారని, ఇది క్షమించరాని విషయమని అన్నారు. తక్షణమే చట్ట ప్రకారం రామ్‌దేవ్ బాబా పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. స్త్రీల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతున్నా, పెద్దలు మాత్రం స్పందించడం లేదని విమర్శించారు. ఇదిలా ఉండగా సదస్సులో హింస, అత్యాచారాలపై లోతుగా నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వార్డెన్ సత్యవతి, సన్యాసమ్మ, పిటి ఉపాద్యాయరావు రవణమ్మ పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## సి.ఐ నమ్మి గణేష్



నర్సీపట్నం, నవంబర్ 27,ప్రభాతవార్త

వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని నర్సీపట్నం సి.ఐ నమ్మిగణేష్ హెచ్చరించారు. సి.ఐ గణేష్ ఆధ్వర్యంలో ఎస్.ఐలు గోవిందరావు, ధనుంజయ్ నాయుడు, రమణ, రాజారావులు పలు వాహనాలను తనిఖీ చేసి, వారి వద్దఉన్న లైసెన్సులను పరిశీలించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ వేగవంతమైన ప్రయాణం ప్రమాదకరమని, ప్రతీ ఒక్కరూ టాఫిక్ నిబంధనలు పాటిస్తూ, వాహనాలు నడపాలని కౌన్సెలింగ్ ఇచ్చారు. నిబంధనలు అతిక్రమించి నడుపుతున్న వాహనదారులపై పలు కేసులు నమోదు చేశారు. ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం సేవించరాదని, చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. పలువురు సిబ్బంది ఉన్నారు.

# కళాత్మకతకు నిదర్శన పోల్కి ప్రదర్శన



విశాఖపట్నం, నవంబర్ 27 ప్రభాతవార్త

సామాజిక సంస్థాగత బాధ్యత రూపంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు ఆరోగ్యం ఉచిత విద్య, నిరుపేదలకు గృహ నిర్మాణం మహిళా సాధికారిత పర్యావరణ రక్షణ విభాగాల్లో తమవంతు సాయం అందిస్తున్నామని స్టోర్ హెడ్ తహసీల్ అహ్మద్ తెలిపారు. నగరంలో షోరుంలో పోల్కి ఆభరణాల ప్రదర్శన ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో భాగంగా పోల్కి వజ్రాభరాణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో నగిషీ చెక్కిన ప్రతీ ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శంగా నిలుస్తోందని ఈ ప్రదర్శన ఈనెల 26 నుంచి డిసెంబర్ 5 వరకు నిర్వహింపబడుతుందని తెలిపారు.

# నక్కపల్లి శాఖా గ్రంథాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



నక్కపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త

నక్కవల్లి శాఖా గ్రంధాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు గ్రంధాలయ అధికారి గోవిందేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంభేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వందనసమర్పణ గావించారు. అంభేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను గోవిందేశ్వరరావు కొనియాడారు. ఈ కార్యక్రమానికి చరిత్ర అద్యాపకుడు నాగేశ్వరరావు, విద్యార్థులు కనకరాజు, పాఠకులు హాజరయ్యారు.

# రైతుల సౌలభ్యం కోసమే గ్రావెల్ రోడ్డు నిర్మాణం

## ఎం.మాకవరంలో పనులు ప్రారంభించిన ఎంపిపి రమేష్



కొయ్యూరు, నవంబర్27, ప్రభాతవార్త

రైతుల సౌలభ్యత కోసమే ప్రత్యేకంగా రూ.2లక్షల తన నిధులతో గ్రావెల్‌రోడ్డు నిర్మిస్తున్నట్టు ఎంపిపి బడుగురమేష్ అన్నారు. ఆదివారం మండలంలోని ఎం.మాకవరంలో గ్రామం నుండి పంటపొలాలకు వెళ్లేందుకు వీలుగా గ్రావెల్‌రోడ్డు నిర్మాణపనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మట్లాడుతూ- వర్షాకాలంలో రైతులు పొలాలకు వెళ్లేందుకు రోడ్డుసరిగ్గాలేక పడుతున్న ఇబ్బందులను చూసి ఈ రోడ్డు నిర్మాణానికి ప్రత్యేక చొరవతీసుకున్నట్టు వివరించారు. గతంలో గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి గ్రామస్థుల విన్నపంమేరకు గ్రామంనుండి నడింపాలెం వరకు రూ.1కోటి ఆరులక్షలతో బిటిరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరుచేసి, పనులు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేసారు. ఎం.మాకవరం నుండి పనసలపాడు వరకు రూ.80 లక్షలతో రోడ్డునిర్మాణానికి నిధులు మంజూరుచేసిన విషయాన్ని ఆయన గుర్తుచేసారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమంలో సర్పంచ్ కూడా చినతల్లి, ఎంపిటిసి పొడుగురత్నం, ఉపసర్పంచ్ పొటుకూరుసత్యవతి, గ్రామపెద్దలు జీలుగుఅచ్చిరాజు, మాజీసర్పంచ్ పొడుగుసూరిబాబు, కొర్రబంగారయ్య, కిలెసన్యాసిరావు, వార్డుసభ్యులు సాంబెరాంబాబు,సెగ్గెశ్రీదేవి, నూకరాజు, దిలీప్, దారమల్లేసు, గౌరి, కోడాకామేష్, వెంకన్న, చీడిపాలెం సర్పంచ్ నత్తూరుసోమన్నదొర, నల్లగొండసర్పంచ్ రాజకుమారి, కాళంవనంబాబు, సెగ్గెత్రిమూర్తులు, సాంబెచితుకులయ్య, చిట్టిబాబు, పద్మరాజు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# డౌనూరులో టిడిపి నేతల పార్టీ సభ్యత్వ నమోదు



కొయ్యూరు, నవంబర్27, ప్రభాతవార్త

గత కొన్నిరోజులుగా మండలంలోని వివిధ పంచాయితీల్లో పార్టీ సభ్యత్వ నమోదును, సేవామిత్రల నియామకాలను ముమ్మరంగా గావిస్తున్న మండల టిడిపి నేతలు ఇందులోభాగంగా ఆదివారం మండలంలోని డౌనూరులో కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయితీలో సేవామిత్రల నియామకాన్ని నిర్వహించిన నేతలు, అటుపై పార్టీ సభ్యత్వాలను చేర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి తోటదొరబాబు, పాడేరు నియోజకవర్గ మహిళా కార్యదర్శి ఏలూరురత్నం, టిఎన్ఎస్ఎఫ్ ప్రధానకార్యదర్శి బూదరాళ్లపండు, పక్కుర్తికృష్ణ, పలువురు పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.

# 29న ఉమ్మడి జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీలు

కొయ్యూరు, నవంబర్27, ప్రభాతవార్త



ఈనెల 29న మండలకేంద్రంలోని ప్రభుత్వ గిరిజనసంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల1 కేంద్రంగా ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి రెజ్లింగ్‌పోటీలను నిర్వహిస్తున్నట్టు కొయ్యూరు రెజ్లింగ్ అకాడమీ శిక్షకుడు, పిడి అంబటి నూకరాజు ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు పాడేరు గిరిజన సంక్షేమశాఖ డిడి కొండలరావు ముఖ్య అతిధులుగా విచ్చేయనున్నట్టు, అతిధులుగా ఎటిడబ్ల్యుఓ క్రాంతి కుమార్, ఆతిధ్యపాఠశాల హెచ్‌ఎం బిఎస్ మూర్తి విచ్చేయనున్నట్టు వివరించారు. ఈనెల 24న నిర్వహించాల్సిన ఈ పోటీలు అనివార్యకారణాలతో వాయిదా వేయడం జరిగిందని, ప్రస్తుతం నిర్వహించనున్న పోటీలను అంతా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్

## - ఘనంగా సోషల్ డే




నక్కపల్లి,నవంబర్27,ప్రభాతవార్త

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన నక్కపల్లి బాలికల హైస్కూల్లో సోషల్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్‌ఎం బి.పుష్యరాగం ఆధ్వర్యంలో ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.



విద్యార్థినీలు భారత రాజ్యాంగంలో పొందు పరచిన అనేకమైన అంశాలను, పలు నమునాల రూపంలో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా రాజ్యాంగంలో ప్రాముఖ్యత కలిగిన చట్టసభలకు సంబంధించి బిల్లులు ఏవిధంగా పొందుపరచాలి, తీర్మాణాలు ఏవిధంగా చేస్తారు అనే విషయాన్ని మాక్ పార్లమెంట్ ద్వారా విద్యార్థినీలు పలు కార్యాక్రమాలు నిర్వహించారు. అత్యున్నత పార్లమెంట్‌లో బిల్లులు ఏవిధంగా ఆమోదిస్తారు, అంశాలపై చర్చ ఎలా జరుగుతుంది, ఆయా శాఖల మంత్రులు, ఏవిధంగా మాట్లాడుతారనే విషయాలపై ఈ మాక్‌పార్లమెంట్ నిర్వహించిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.





# ఉపమాకలో పలువురికి సత్కారం



నక్కపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త

మండలంలో ఉపమాక గ్రామంలో ఎంపీటీసి దంపతులను మరికొంతమంది మహిళా సేవకులను అయ్యప్పస్వామి దీక్షాపీఠంలో ఘనంగా సత్కరించారు. ఎంపీటీసి కొల్లాటిపార్వతి కొల్లాటి బుజ్జి దంపతులను దుశ్శాలువాలతో ఉపమాక దుర్గాభవానీపీఠం తరుపున సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. అయ్యప్పస్వాములకు బిక్ష ఏర్పాటుచేశారు. అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో సహకారం అందిస్తున్న ఎంపీటీసి దంపతుల సేవలను శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు కొప్పిశెట్టి వెంకటరమణ, గురుభవానీ రాంబాబును ప్రశంసించారు. అదేవిధంగా అయ్యప్పదీక్షాపరులు కోసం పలు సేవాకార్యక్రమాలు చేసిన మత్తుర్తి గణేశ్వరి, పొన్నాడ సుబ్బలక్ష్మి, కేశనకుర్తికామేశ్వరిలను కూడా సన్మానించారు. ఇందులో గురుస్వాములు మత్తుర్తి మణికంఠ, పొన్నాడప్రసాద్, కోరుకొండ నూకేష్, పొన్నాడ నానాజీ తదితరులు ఉన్నారు.

# చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో రాజ్యాంగ దినోత్సవం



నక్కపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ విశిష్టతను రూపకల్పన చేసిన డాక్టర్ బిఆర్ అంభేద్కర్ కూర్చిన రాజ్యాంగం జాతి జనులకు కరదీపికగా నిలిచిందని గ్రంధాలయ అధికారి కెజనార్ధన్ అన్నారు. నక్కపల్లి మండలం చినదొడ్డి గల్లు శాఖాగ్రంధాలయంలో గ్రంధాలయ అధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగదినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అంభేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన గావించి నివాళులు అర్పించారు. రాజ్యాంగం అంటే ప్రభుత్వ విధివిధానాలు రూపొందించడమే కాదని కోట్లాదిపీడిత ప్రజలు ఆశయాలు ప్రతిబింబించాలన్నదే అంభేద్కర్ ఆశయమన్నారు. విద్యార్ధులకు భారతరాజ్యాంగం రచన విశిష్టతపై వ్యాసరచనపోటీలలో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులు అందజేశారు. విద్యార్ధులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంధాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎ అప్పలరాజు, ఉపాధ్యాయుడు సిహెచ్‌సతీష్, యూత్‌సభ్యులు రవి, తంగెళ్ళసతీష్, ప్రసాద్ సిబ్బంది రమణమ్మ విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# చినదొడ్డిగల్లు శాఖా గ్రంథాలయంలో చిల్డ్రన్ క్లబ్



నక్కపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయ అధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలో ఆదివారం చిల్డ్రన్‌క్లబ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధులచే నీతికధలు పుస్తకాలు చదివించారు. విద్యార్ధులు కధలు చూడకుండా చెప్పించడం ఉపాధ్యాయులు సతీష్ పర్యవేక్షించారు. వివిధ పాఠశాలల నుంచి 22 మంది విద్యార్ధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎఅప్పలరాజు విద్యార్ధులు పాల్గొన్నారు

# శ్రీవిఘ్నేశ్వరాలయ నిర్మాణానికి రూ. 10వేల 116 విరాళం



నక్కపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త

నక్కపల్లి పట్టణంలో గల జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న వీవర్సు కాలనీనందు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతున్న శ్రీవిఘ్నేశ్వరాలయ నిర్మాణానికి తనవంతు సాయంగా అడ్డురోడ్డు తిమ్మాపురం వ్యాస్తవ్యులు వీఆనందరావు, రామకృష్ణ మెడికల్‌స్టోర్ రూ.10వేల 116లను ఆలయానికి విరాళంగా ఇచ్చారు. కమిటీవారు వారిని అభినందించారు. మామిడి వరహాలబాబు, బద్రిమహేష్, రాజబాబు, వెంకటరమణ, రాధాకృష్ణ, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# 28న పాల్తేరులో జగజ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ

పాయకరావుపేట రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం పాల్తేరుగ్రామంలో ఈనెల 28వ తేదీ ఉదయం 9 గంటలకు భారతదేశ మాజీ ఉపప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరగనున్నట్లు అరుందతి బాబూజగజ్జీవన్‌రామ్ యువజనసేవాసంఘంసభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ విచ్చేయనున్నట్లు తెలిపారు. పాల్తేరుగ్రామపెద్దలు, అరుందతి బాబూ జగజ్జీవన్‌రామ్ యువజనసేవాసంఘం సభ్యుల ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమానికి అనకాపల్లి, కాకినాడ జిల్లాలకు చెందిన ప్రాంతప్రజలు అంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయల్సిందిగా వీరు కోరారు.

# రోడ్డుపై గుంతలు పూడ్చరూ

## -ఆర్‌ఆండ్‌బి అధికారులను కోరుతున్న ప్రజలు



పరవాడ, నవంబర్ 27, ప్రభాతవార్త

అతితక్కువ ధూరం ఉండే రహదారిలో నిత్యం వందలాది వాహనాలు తిరుగుతూ ఉంటాయి. ఈ రహదారిలోనే పెద్ద పెద్ద గోతులు ఏర్పాడ్డాయి. దింతో రోడ్డుపై తిరిగే వాహనాలు అనేకం ప్రమాదాలకు గురి అవుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు కూడా తరుచు చోటుచేసుకుంటున్నాయి.స్థానిక మండల కార్యాలయం జంక్షన్ నుంచి సబ్‌స్టేషన్‌కు వెళ్లె రహదారిలో 3 చోట్ల పెద్ద పెద్ద గోతులు ఏర్పడిన రోడ్డు వాహనాల ప్రయాణానికి ఏ మాత్రం వీలు లేకుండా మారిపోయింది. రోడ్డు మెత్తం పెద్దగా గోతులు పడడంతో రోడ్డుపై తిరిగే వాహనాలు బోల్తాపడిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. ఇటీవల పరవాడ నుండి అసకపల్లి రహదారిని కోట్ల రూపాయలు పెట్టి అభివృద్ధి చేశారు. ఇదే రహదారిలో భాగంగా ఉన్న అతి కొద్ది మేర రోడ్డు పూర్తిగా గోతులు పడిన కనీసం వాటిని కప్పించడానికి కూడా రోడ్డు భవనాల శాఖ అధికారులు దృష్టి సారించడం లేదు.ఆర్‌ఆండ్‌బి అధికారులు, సిబ్బంది ప్రతిరోజు తమ పరిధిలో ఉన్న రహదారులు పరిశీలించి అవసరమైన చోట చిన్న పాటి రిపేర్లు చేయించి ఉంటే ఇక్కడి ఇరహదారి ఇంతలా గోతులు పడి ఉండేది కాదు. ఇదే రహదారిపై రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే ఎంపిలు తరుచు ప్రయాణిస్తునే ఉన్నారు. అయినప్పటికిని అధికారులు మాత్రం రోడ్డు వేయకపోయిన సరే రహదారి మధ్యలో ఎర్పడ్డ పెద్ద పెద్ద గోతులు కప్పివేయించాలని పలువురు కోరుతున్నారు. చిన్నపాటి రహదారి రిపేర్లుకు వెంటనే నిధులు కేటాయించే విధంగా స్థానిక ఎమ్మెల్యే అదీప్‌రాజ్ చొరవ చూపాలని అనేకమంది వాహనదారులు అంటున్నారు. ఇక్కడ తరుచు జరిగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్‌ఆండ్‌బి, పోలీసు అధికారులను ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

# నేడు దుర్గాదేవి రథయాత్ర

రాజవొమ్మంగి, నవంబర్ 27,ప్రభాతవార్త

ఈనెల 28న రాజవొమ్మంగి మండలంలో విజయవాడ నుండి వస్తున్న దుర్గాదేవి రథయాత్ర రెండు రోజుల పాటు జరగనుందని గురుభవానీ తోట సూరిబాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దుర్గాదేవి రథయాత్రలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని సూరిబాబు కోరారు.

## సూపర్‌స్టార్ కృష్ణకు ఘన నివాళులు అర్పించిన ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, నవంబర్ 27, ప్రభాతవార్త



సూపర్‌స్టార్ కృష్ణ, మహేష్‌బాబు అభిమానులు ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం సూపర్‌స్టార్ కృష్ణ మహేష్‌బాబు అభిమానులు నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పశ్చిమ నియోజవకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌లు పాల్గొని ముందుగా దివంగత నటుడు కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సూపర్‌స్టార్ కృష్ణ చిత్రాలను గుర్తు చేసుకున్నారు. డేరింగ్ అండ్ డేసింగ్ హీరోగా మంచి పేరు తెచ్చుకున్న నటుడు సూపర్ స్టార్ కృష్ణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నమ్మి శ్రీను, కిరణ్‌రెడ్డి, శేఖర్, కళ్యాణ్, కృష్ణ మహేష్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ గీతా సారాంశాన్ని తెలుసుకోవాలి



అల్లిపురం, నవంబర్ 27, ప్రభాతవార్త

రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతప్రచార సమితి ఆధ్వర్యంలో శ్రీగీతా భవన్ ప్రాంగణంలో శ్రీ గీతా జయంతిని పురస్కరిం చుకుని విద్యార్థిని విద్యార్థులకు 12వ అధ్యాయని భక్తి యోగంపై శ్రీగీతా మౌఖిక పోటీలు నిర్వహించిన నాలుగు విభాగాలుగా నిర్వహించిన ఈ పోటీలలో 350 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను డాక్టర్ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే గీతం సారాంశాన్ని తెలుసుకోవాలి అని అన్నారు. గత 50 సంవత్సరాలు గా శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ సభ్యులను ప్రశించివేద ఆశీర్వచన చేశారు. నగరానికి చెందిన పలువురు సంస్కృత పండితులు ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గీతా ప్రచార సమితి సంస్థ గౌరవాధ్యక్షులు వై.కృష్ణమూర్తి అధ్యక్షులు పిజగన్మోహరావు, కార్యదర్శి ఎం వనజాదేవి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ప్రోగ్రాం కన్వీనర్ జి లక్ష్మీనరసింహ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జివిఆర్ ప్రసాద్, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### సిపి శ్రీకాంత్

అల్లిపురం, నవంబర్ 25, ప్రభాతవార్త



సూర్యాభాగ్ పరిధిలో గల పబ్లిక్ అండ్ పోలీసు అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన పాపాహోమ్ ప్రాంగణంలో సంస్థ 23వ వార్షికోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నగర పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ జ్యోతిని వెలిగించి వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పాపా హోంలో ఆశ్రయం పొందుతున్న ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. పాపాహోం అభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్న కమిటీ సభ్యులను ప్రశించించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సమిత్ సునీల్ గరుడ్ మాట్లాడుతూ పాపాహోం అభివృద్ధికి అన్నివిధాల సహకరిస్తున్న దాతలకు కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. పాపాహోం వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక అంశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రతిభ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాపాహోం అధ్యక్షులు డి.సూర్యప్రకాశ్‌రావు, కార్యదర్శి వి.హేమంచందర్, కోశాధికారి రమేష్‌చంద్ జైన్ ఉపాధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు, మీడియా ఇన్‌చార్జి ఎంవి రాజశేఖర్ కార్యవర్గం సభ్యులు పాపాహోం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు ప్రేమ, అభిమానం అందించాలి

### -సమాజంలో గుర్తింపు ఇవ్వాలి



అల్లిపురం, నవంబర్ 27, ప్రభాతవార్త

శ్రీ గాయిత్రి వేల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమి ఆధ్వర్యంలో వి జేనిత్ జన్మదిన వేడుకలు ప్రేమ సమాజం డాబా గార్డెన్స్‌లోని బాల బాలికల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్ జేనిత్‌చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రేమ సమాజం వృద్ధుల పట్ల అనాద పిల్లల పట్ల చూపుతున్న ప్రేమ అభిమానం విలువ కట్టలేనిదని అన్నారు. 93 సంవత్సరాలుగా ప్రేమ సమాజం అనాదలకు ఆశ్రయం ఇచ్చి ఆదుకుంటున్నారని ప్రేమ సమాజం అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పిల్లలకు బిస్కెట్స్, స్వీట్స్ కేక్, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వి సూర్యనారాయణ, గేదెల శ్రీహరి ప్రసాద్, ప్రేమసమాజం ప్రతినిధులు సింహాచలం, వార్డెన్ కృష్ణవేణి కమల అధిక సంఖ్యలో పిల్లలు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## బాలి చిత్రాలు 64 కలలకు ప్రతిబింబాలు

### -ఆరు దశాబ్దాల సేవలు అందించడం ప్రశంసనీయం

### -కవులు, కళాకారులు, రచయితలు, ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం

అల్లిపురం, నవంబర్ 27, ప్రభాతవార్త



ప్రముఖ చిత్రకారుడు రచియిత బాలి గీసిన చిత్రాలు 64 కలలకు ప్రతిబింబాలుగా నిలుస్తాయని నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వపు ఉపకులపతి ఆచార్య బాల మోహన్‌దాస్ కొనియాడారు. చిత్రకారుడిగా ఆరు దశాబ్దలు పూర్తి చేసుకున్న బాలిని ఆదివారం పౌరగ్రంధాలయంలో కవులు, రచితలు కళాకారులు ఘనంగా సన్మానించి సత్కరించారు. విశాఖ సంస్కృతి సంస్థ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బాలమోహన్‌దాస్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. బాలి కథలన్నీ జీవిత సత్యాలని కార్టున్లు హాస్యగులికులని మోహన్‌దాస్ పేర్కొన్నారు. సామాజానికి అవసరమైన రీతిలో మంచి సందేశం ఇచ్చేవిధంగా కార్టూన్లు గీసిన బాలి దేశవ్యాప్తంగా ఎంతోమంది గుండెల్లో అభిమానం సంపాదించుకున్నారన్నారు. విశిష్ట అతిధిగా హాజరైన సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పాల్గొని మాట్లాడుతూ నేటి తరం వారికి బాలి ఆదర్శప్రాయుడు అన్నారు. ఆరు దశాబ్దాలుగా ఎన్నో ప్రముఖ పత్రికలు, వార, మాస పత్రికలకు గర్వకారణమని అన్నారు. దేశములో ఎంతోమంది ప్రశంసలు పొందడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. బాలి వంటి చిత్రకారుడు మరింతగా సేవలు అందిస్తే అది సమాజానికి ఉపయోగకరమైన రీతిలో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో విశాఖ సంస్కృతి వ్యవస్థాపకులు సిరాల సన్యాసిరావు మాట్లాడుతూ బాలి అందించిన లక్షలాది బొమ్మలు రచనలు తెలుగువారి గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయాయని అన్నారు. తమసంస్థ ద్వారా బాలిన సత్కరించుకోవడం ఎంతో సంతోషం కలిగించిదన్నారు. విశాఖ రచయితలు సంఘం ప్రతినిధులు మేడ మస్తాన్ రెడ్డి, వి.రామకృష్ణ, అడపా రామకృష్ణలు ద్విభాష్యం రాజేశ్వరరావు, దామెర వెంకట సూర్యారావు, జోగారావు తదితరులు బాలి అందించిన సేవలు కొనియాడారు. పి.నాగలక్ష్మి ప్రార్ధనా శ్లోకంతో ప్రారంభించారు.

## శాసనసభ సినిమా ట్రైలర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎస్‌వికె సినిమా నిర్మాత, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

అల్లిపురం, నవంబర్ 27, ప్రభాతవార్త



హైదరాబాద్‌లో జరిగిన శాసనసభ సినిమా ట్రైలర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా, ఎస్‌వికె సినిమా నిర్మాత, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్,



ఎమ్మెల్సీ రమేష్‌బాబు, తెరాసా, ఎమ్మెల్యే కిషోర్, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ షరీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మంచి కథను ఎంచుకొని అద్భుతమైన సినిమా రూపొందించారని ఖచ్చితంగా శాసనసభ సినిమా విజయవంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు, నటులు, శాసనసభ సినిమా బృందం తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక వనభోజన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కె కె రాజు

అల్లిపురం, నవంబర్ 27, ప్రభాతవార్త



పలు కార్తీక వనభోజన మహోత్సవం కార్యక్ర మంలో ఆదివారం ఉదయం జరిగిన వనభోజన మహోత్సవంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. ముడసర్లోవ పార్కులో పద్మాశాలి సేవాసంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వనభోజన మహోత్సవం కార్యక్రమంలో నూ పాల్గొన్నారు. అనంతరం అడవివరం బైరవ కోనలో శ్రీ దుర్గాపార్వతి వినాయక శెట్టిబలిజ(చాత) సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవంలోనూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు సాడి సద్మారెడ్డి, కందుల నాగరాజు, సింహాచలం దేవస్థానం బోర్డు సభ్యులు సప్పంగి శ్రీను, సంఘం పెద్దలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కెకె రాజుకు శుభాకాంక్షలు తెలిపిన క్షత్రియ పరిషత్ పెద్దలు



అల్లిపురం, నవంబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజుని ఆదివారం 2024 ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన శుభసందర్భంగా విశాఖపట్నం క్షత్రియ పరిషత్ విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజును సీతమ్మధార క్షత్రియ కళ్యాణమండపంలో ఆదివారం శాలువాతోను పూబోకేతోను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, క్షత్రియ పరిషత్ ప్రెసిడెంట్ శివాజి రాజు, సెక్రటరీ డివిఎస్‌పి వర్మ, మహారాజ బ్యాంక్ చైర్మన్ ఎంఆర్ కె రాజు, ఎంఎస్ రాజు, మురళీక్రిష్ణ రాజు, డైరెక్టర్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ క్షత్రియ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సిసి రాజ్యాంగ దినోత్సవం

అల్లిపురం, నవంబర్ 27, ప్రభాతవార్త



విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సిసి మరియు రాజనీతి శాస్త్ర విభాగం సంయుక్త రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు, కళాశాల ప్రిన్సిపాల్, రీజినల్ జాయింట్ డైరెక్టర్ జోన్-1, డాక్టర్ ఎస్ శోభారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను సమర్పించి ప్రతిజ్ఞ చేశారు. రాజనీతి అధ్యాపకురాలు జి.జ్యోతి రాజ్యాంగ విలువలు, అంబేద్కర్ జీవిత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వై.లక్ష్మి, కళాశాల ఏజీఓ డాక్టర్ కె సుధ, ఐక్యూఏ సి కోఆర్డినేటర్ డి అరుణపద్మ, ఎన్‌ఎస్‌ఎస్ పిఓ ఉల ఏడిహెచ్ పుష్పలత, ఎన్ పద్మకుమారి, సిహెచ్ తెజస్వీ, ఎన్‌సిసి ఏఎన్‌ఓ కెగీతాంజలి, ఎన్‌సిసి ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు కళాశాల విద్యార్థినలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రమణ్య షష్టిరాట మహోత్సవం

గాజువాక, నవంబర్ 27, ప్రభాతవార్త



ఈనెల 29వ తేదీ మంగళవారం సుబ్రమణ్య షష్టి సందర్భంగా శ్రీశ్రీశ్రీ వల్లీదేవసేన సహిత సుబ్రమణేశ్వరస్వామి దేవాలయం నాతయ్యపాలెంలో ఆదివారం రాట మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ ధర్మకర్త కీ.శే.లు అక్కిరెడ్డి శ్రీరాములు కుమారుడు అక్కిరెడ్డి ప్రకాశ్ సతీసమేతంగా రాట మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షష్టి రోజు స్వామి కళ్యాణం, అన్నసంతర్పణ చేస్తున్నామని పరిసర ప్రాంత భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## 95వ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

### -ఈ ఆరోగ్య కార్యక్రమం కింద 450 మందికిపైగా కంటి పరీక్షలు



అల్లిపురం, నవంబర్ 27, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బిఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం



ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి 500 మంది హాజరు కాగా 471 మందికి కంటిచూపు పరీక్షించారు. ఇందులో 10 మంది చిన్నారులు కూడా వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు, సాధారణ చికిత్సలతో పాటుగా 332కి ఉచిత అద్దాలను అందించి మిగతా 76మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 47 మందికి కేటరాక్ట్ సర్జరీ, ఐదుగురుకి ఇతర కంటి చికిత్సలు చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. మిగిలినవారికి 96వ శిబిరానికి టోకెన్లు ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్యశిబిరం శంకర్ ఫౌండేషన్ విశాఖపట్నం వారితో కలిసి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిక పలహారాలు, భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ, ఇండియా పార్ట్‌నర్ దొరస్వామి ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా బ్రాండిక్స్ ఉచిత కంటి వైద్యశిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ ఇతరసిబ్బంది, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెలో రొంగలి



అల్లిపురం, నవంబర్ 27, ప్రభాతవార్త

శృంగవరపుకోట నియోజకవర్గం వేపాడు మండలం పీకేఆర్ పురంలో బంధువులు, ఆత్మీయులను కలిసి మాట్లాడి రొంగలి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం ఈ కార్యక్రమంలో ఎంఎన్ నాయుడు, రామా రావు, త్రినాధ్, గోవింద్, అప్పల నాయుడు, వెంక ట్రావు తదితరులు పాల్గొన్నారు.



## పంచకర్ల రమేష్‌బాబుకు శుభాకాంక్షలు



గాజువాక, నవంబర్ 27, ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సీపీ నగర అధ్యక్షులుగా నియమితులయిన పంచకర్ల రమేష్‌బాబును రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షుడు, సినీ నటుడు పొట్టిమూర్తి, విశాఖ జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘ అధ్యక్షుడు అంగ రాంప్రసాద్, విశాఖ జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పూండి మల్లేశ్వరరావు, అలాగే 87వ వార్డు నాయకులు ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు, గుంట్ల శ్రీను, ప్రగడ రాము, ప్రగడ శ్రీనివాస్, ప్రగడ శంకర్‌రావు తదితరులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుబాకాంక్షలు తెలిపారు.



## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వనభోజనాలు





గాజువాక, నవంబర్ 27, ప్రభాతవార్త

గాజువాక అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నెహ్రూ పార్కులో వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ నిత్యం యాంత్రిక జీవితంలో బిజీగా ఉంటున్న ఈ రోజుల్లో వనభోజనాల సందర్భంగా కుటుంభ సమేతంగా పిల్లలతో కలిసి గడపడం శుభపరిణామమని అన్నారు. ఆటల్లో గెలుపొందిన వారికి అతిధులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం వనభోజనాలు ప్రారంభించారు. కార్యక్ర మంలో నాయకులు బాటా శ్రీనివాస్, జెడ్సీ బీవీ రమణ, యువశ్రీ, ఉషారాణి, గూటూరు శంకర్‌రావు, నాగేశ్వరరావు, అయ్యలనాయుడు, భాస్కర్, డాక్టర్ బాలాజీ, హెల్త్ ఆఫీసర్ సత్యనారాయణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం



**మాధవధార, నవంబర్ 27 ప్రభాతవార్త**

ఎన్‌సిసి డే సందర్భంగా 2(ఏ) గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సిసి, విజయనగరం సత్య డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మొత్తం 75 యూనిట్లు సేకరించబడ్డాయి. ఈ శిబిరాన్ని రోటరీ బ్లడ్ బ్యాంక్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించాయి. కమాండింగ్ అధికారి కల్నల్ ఏ.కె. నౌటియల్, సత్య విద్యా సంస్థల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామ్మూర్తి, పిఐ సిబ్బంది, జిసిఐ, ఎన్‌సిసి అధికారులు క్యాప్, ఎం.సత్యవేణి, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, 3వ అధికారి రత్నం, సూపరింటెంట్ సురేష్, కేర్ టేకర్ ఢిల్లీశ్వరి, ఎస్.ప్రశాంత్, ఎం.ఉదయ్ కిరణ్, ఐఆర్‌సిఎస్ పిఆర్ఓ ఎం.రాము, హెచ్‌డిఎఫ్‌సి ఏజిఎం సాయికుమార్, ఎన్‌సిసి క్యాడెట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనలో విఫలం

### అరకు పార్లమెంట్ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షుడు తామర్ల సత్యనారాయణ



**పాడేరు, నవంబర్27, ప్రభాతవార్త**

టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సంక్షేమ హాస్టల్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా పాడేరు మండలం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలురు) దిగువ మోదపుట్టు స్కూల్‌ను అరకు పార్లమెంట్ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షుడు తామర్ల సత్యనారాయణ నాయకులు సందర్శించారు. విద్యార్థులతో జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ ముఖాముఖి మాట్లాడి స్కూల్లో ఉన్నటువంటి సమస్యలు పర్యవేక్షించి తెలుసుకున్నారు. మరుగుదొడ్లలో గత ఏడు నెలల నుండి నీటి సౌకర్యం లేదనీ స్కూల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణంలో లేదనీ డైనింగ్ హాలు లేదని, సరిగా ఉడికించని రైస్‌తో భోజనాలు పెడుతున్నారని టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకుల దృష్టికి విద్యార్థులు తీసుకు వచ్చారు. అనంతరం అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ స్కూల్‌లో విద్యార్థుల సమస్యలన్నీ పై అధికారులదృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని మెను సక్రమంగా అమలయ్యే విధంగా పాఠశాల యాజమాన్యం చూసుకోవాలని గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో విద్యార్థులకు కాస్మోటిక్స్, పెట్టెలు వంటి సామగ్రి పంపిణీ చేశారని నేడు వైసిపి ప్రభుత్వం విద్యార్థులకు పట్టించుకోవటం మనేసిందని పెరిగిన ధరలు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని తామర్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ధరలైనా తగ్గించండి.. జీతాలైనా పెంచండి: సిఐటియు



**పాడేరు, నవంబర్27,ప్రభాతవార్త**

ధరలైన తగ్గించండి.. లేదా జీతాలైన పెంచండి అని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. ఆదివారం పాడేరు మండలం మహాసభ, కాంతమ్మ సోందేవి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని దానికి అనుగుణంగా సగటు కార్మికుడికి జీతభత్యాలు పెంచాలని ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీతాలు పెంచకపోగా కార్మికులకు కట్టు బానిసలుగా చేసేటువంటి ప్రక్రియ చేస్తున్నారని మండిపడ్డారు. కరువు బచ్చం అంటే ఏంటో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు జీతాలు పెంచవలసింది పోగా కుదించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ధరలు పెరుగుతున్న కొద్దీ జీతాలు పెంచాలని 1970లోనే కేంద్ర కార్మిక సంఘాలు ఆరోజు ఉన్న కేంద్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నటువంటి విషయాన్ని గుర్తు చేశారు. అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని మండిపడ్డారు, డిసెంబరు 2021న నూతనంగా ఏర్పడిన అల్లూరు జిల్లాలో కార్మిక మహాసభలు జరుగుతున్నాయని జయప్రదం చేయడానికి ప్రతి ఒక్క కార్మికుడు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి లింగేరి సుందర్ రావు, జిల్లా కోశాధికారి శెట్టి నాగరాజు హాజరయ్యారు.

## గిరిజన సంక్షేమ వసతి గృహంలో మెను ఉల్లంఘన



**పాడేరు, నవంబర్27,ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన విద్యార్థులకు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, కళాశాల వసతి గృహాల్లో మెనూ అమలు కావడం లేదని జిల్లా కలెక్టర్ స్పందించి గిరిజన విద్యార్థులకు మెనూ అమలు పర్యవేక్షణకు టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిలో ప్రభుదాస్ డిమాండ్ చేశారు. పాడేరు కేంద్రంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్ఎఫ్ఐ కమిటీ సమావేశం నిర్వహించి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో ఇతరులను అనుమతించవద్దని గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన మెమోని అడ్డంగా పెట్టుకుని గిరిజన ఆశ్రమ పాఠశాలలో, వసతి గృహాల్లో మెనూ అమలు చేయడం లేదు. విద్యార్థి, యువజన, గిరిజన, మీడియా తదితర సంఘ ప్రతినిధులను పాఠశాలకు అనుమతించకూడదని గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వులను ఎస్.ఎఫ్.ఐ ఖండిస్తుందన్నారు. దీన్ని అడ్డు పెట్టుకొని అనేకచోట్ల వసతి గృహ నిర్వాహకులు అడ్డగోలుగా వ్యవహరిస్తూ ఉడికి ఉడకని ఆహారాన్ని విద్యార్థులకు వడ్డిస్తున్నారు. మెరుగైన విద్య పొందలేక మానసికంగా తీవ్ర ఇబ్బంది గురి అవుతున్నారన్నారు. గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాలలో రెగ్యులర్ టీచర్స్ లేక బాలిక ఆశ్రమ పాఠశాలలో మహిళా సిఆర్‌టి లేక విద్యా అందని ద్రాక్షగా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మెరుగైన విద్య అందించడానికి ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్స్ పోస్టులను స్థానిక గిరిజనులచే భర్తీ చేయాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు చిన్నారావు జీవన్ కుమార్ ప్రసాద్ కార్తిక్ లోకేష్ మొదలగు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ బిల్డింగ్ మరమ్మతులు పనుల పర్యవేక్షణ



**హుకుంపేట, నవంబర్ 27 ప్రభాతవార్త**

మండల పరిధిలో గల సూకురు పంచాయితీ చట్రాయిపుట్టు గ్రామంలో జరుగుతున్న అంగన్వాడీ బిల్డింగ్ మరమ్మతులు పనులను ఆదివారం స్థానిక జెడ్పిటిసి రేగం మత్స్యలింగం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర దృష్టికి తీసుకెళ్లగా చొరవ తీసుకుని జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.1లక్ష 20 వేలు ఇటీవల కాలంలో మంజూరు చేశారని తెలిపారు. కాంట్రాక్టులు నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని ఆయన కోరారు. అనంతరం బారామోసి పంచాయితీ బారపల్లి, బారమాసి, నీలంపుట్టు గ్రామాలను సందర్శించి గ్రామాల్లో సమస్యలపై గ్రామస్తులతో స్థానిక సర్పంచ్‌తో సమీక్షించడం జరిగిందన్నారు. గ్రామస్తులు తన దృష్టికి తీసుకువచ్చిన కొన్ని సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరతగతనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు జగనన్న ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బెటికేరి ముత్యాలమ్మ, వార్డు సభ్యులు, మాజీ వైస్ సర్పంచ్, వైఎస్ఆర్ సీపీ నాయకులు మత్స్య రాజు, చిన్నేశ్వర రావు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

## రాందేవ్ బాబా బహిరంగంగా స్త్రీలకు క్షమాపణ చెప్పాలి




**హుకుంపేట, నవంబర్ 27 ప్రభాతవార్త**

మహిళలపై అనుచిత వాఖ్యలు చేసిన యోగ గురువుగా చలామణి అవుతున్న రాందేవ్ బాబా వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని బహిరంగంగా స్త్రీలకు క్షమాపణ చెప్పాలని అల్లూరి సీతారామ రాజు జిల్లా గిరిజన మహిళా సంఘం (ఐద్వ అనుబంధం) గౌరవ అధ్యక్షులు వివి జయ, అధ్యక్షులు కౌసల్య, కార్యదర్శి ఎస్.హైమావతి బాబా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్త్రీలను దేవతలుగా పూజించే దేశం అని స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువు ఉంటారని ఒక వైపు చెప్తూ మరోవైపు ప్రముఖులు అనుకున్న వారే మహిళల వస్త్రధారణపై అసభ్యకరంగా మాట్లాడడం యావత్తు స్త్రీ లోకాన్ని అవమానించడమేనని అన్నారు. సమాజం సిగ్గుతో తలదించుకునే రీతిలో అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ఆయన్ని క్రిమినల్ కేసు నమోదు చేసి దేశం నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

## నేడు వంచులలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**గూడెంకొత్తవీధి నవంబర్ 27 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలం వంచుల పంచాయితీ పరిధిలో సోమవారం గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జీకేవీధి వైసీపీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ ఆదివారం తెలిపారు. ఈ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

## దశాబ్దాల నాటి కల ఫలించిన వేళ

### పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోని గిరిజన గ్రామం -వార్తాపత్రిక కథనాలతో స్పందించి గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

**గూడెంకొత్తవీధి నవంబర్ 27 ప్రభాతవార్త**

వార్త ప్రభావం



గూడెంకొత్తవీధి మండల కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో చిన్న అగ్రహారం, పెద్ద అగ్రహారం అనే గిరిజన గ్రామాలు ఉన్నాయి. గత ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో కనీస అభివృద్ధికి నోచుకోక, అనేక అవస్థలు పడుతున్న ఆ గ్రామాల దీనగాథ. అక్కడ విద్యార్థులు పూరిపాకల్లోనో, చెట్ల కిందనో, విద్యాభ్యాసం చేయాల్సిన పరిస్థితి. ప్రభుత్వ పథకాలు ఏవీ వీరికి అందక అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉండిపోయారు. ఎందరో అధికారులు చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయింది. దీంతో తమ బతుకులు ఇంతే అంటూ కళ్ళలోన నీరును దిగమింగుకొని ఇన్నాళ్ళు కాలం నెట్టుకొచ్చారు. గూడెం కొత్త వీధి మండల కేంద్రానికి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామాలను ఇన్నేళ్లలో పట్టించుకునే నాధుడు లేక ఆ గ్రామాల్లోని గిరిజనులు విలవిలలాడుతూ జీవనం సాగించేవారు. వార్తాపత్రిక వరుస కథనాల పుణ్యమా అని అధికార యంత్రాంగం ఆ గిరిజన గ్రామాల్లో వెలుగులు నింపడానికి పరుగులు తీస్తున్నారు. బాలింతల కోసం అంగన్వాడి కేంద్రం ఏర్పాటు, పాఠశాల భవనాలు మంజూరు చేసి నిర్మాణాలకు చర్యలు చేపడుతున్నారు. రైతు భరోసాకి నోచుకోని రైతులకు రైతు భరోసా అందించడానికి అధికార యంత్రాంగం సన్నధం చేస్తుంది. సుమారు ఆ గ్రామాలలో 500 పైచిలుకు జనాభా ఉన్న గతంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని కన్నీటి గాథ వారి బతుకులు, వైకాపా ప్రభుత్వ చొరవతో అధికార యంత్రాంగం కదిలి ఆ గ్రామ సమస్యలపై దృష్టి సారించి పౌష్టికాహారం, విద్య, వైద్యం, రహదారి సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నాలు చేస్తూ ముందుకు సాగుతుంది. గ్రామస్తుల మాటల్లో గతంలో అధికారుల చుట్టూ తిరిగి విసిగిపోయామని తమ గ్రామాల్లో కనీస సదుపాయాలు కల్పించాలంటూ ఇన్నేళ్లు ఎందరో అధికారుల ప్రజాప్రతినిధుల చుట్టు తిరిగి అలసిపోయామని చివరికి మా బతుకులు ఇంతేనని నీరసతో ఉండిపోయామని వాపోయారు. కానీ నేడు ప్రభుత్వ అధికారుల పుణ్యమా అని పాడేరు శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి చొరవతో ప్రభుత్వ పథకాలు అన్నింటికీ అర్హులుగా చేర్పించి పథకాలు పొందే అర్హతను సాధించామని గ్రామ సమస్యకు సహకరిస్తున్నటువంటి అధికార యంత్రాంగానికి చిన్న పెద్ద అగ్రహారాల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.

## చింతపల్లి మండలం సిఐటియు ఎన్నికలు

**చింతపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త**



చింతపల్లి మండలం సిఐటియు ఎన్నికలు ఆదివారం జిల్లా సిఐటి అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా పాంగి కేసుబాబు కార్యదర్శిగా వేములపూడి రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా కే.పద్మ సహాయ కార్యదర్శిగా రాములమ్మ, సత్తిబాబు, కోశాధికారిగా సాగిన చిరంజీవి, 12 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరు పదవీకాలం మూడు సంవత్సరాలు ఉంటుంది. ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మండలంలో సిఐటియు భలోపేతానికి తమవంతు కృషి చేస్తానని తెలిపారు.

## పద్మనాభం మండలం కేజీబీవీ విద్యార్థిని ప్రతిభ

**పద్మనాభం నవంబర్ 27 ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలంలో ఉన్న కేజీబీవీ విద్యాలయం 9వ తరగతి విద్యార్థిని ఎం సిరి కౌశల్ 2022 పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక అవడం జరిగిందని కస్తూరిబా ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ తెలిపారు. ఈ సందర్భంగా పిఇటీ టీచర్ లావణ్యను విద్యార్థిని ఎం.సాయిని అభినందించారు. ఈ విభాగంలో విద్యార్థిని ఎం.సాయి బహుమతితోపాటు ప్రశంసా పత్రాన్ని గెలుపొందిందని తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## కుంతీ మాధవ స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి ఆర్ఎస్‌డి

### పి.అప్పల నరసింహరాజు



**పద్మనాభం నవంబర్ 27 ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలంలో వెలసియున్న శ్రీ కుంతీ మాధవస్వామి దేవస్థానాన్ని ఆదివారం మాజీమంత్రి ఆర్ఎస్‌డి పి.అప్పల నరసింహ రాజు కుటుంబ సమేతంగా వచ్చి స్వామి సన్నిధిలో కుంతీ మాధవస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాజీమంత్రి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను ఇచ్చారు. ఈ సందర్భంగా పద్మనాభం ఎంపీటీసీ కే లక్ష్మి పద్మనాభం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంటూ బోతు ఎర్నా నాయుడు మాజీ మంత్రిని శాలువతో సన్మానించి కుంతీ మాధవస్వామి చిత్రపటాన్ని అందజేశారు.

### కురపల్లి శివాలయంలో

## సీసీ కెమెరాలు ఏర్పాటు

**పద్మనాభం నవంబర్ 27 ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయితీ కురపల్లి గ్రామంలో ఉన్న శ్రీ రామచంద్ర రామలింగేశ్వర ఆలయంలో రక్షణ ఏర్పాట్లలో భాగంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమైనది.

## కౌశల్ క్విజ్ పోటీలలో కస్తూర్బా గాంధీ విద్యార్థుల ప్రతిభ



**ఆనందపురం, నవంబర్27, ప్రభాతవార్త**

మండలంలోని నేలతేరు కస్తూర్బా గాంధీ విద్యార్థులు కౌన్సిల్ క్విజ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలోని ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. విశాఖపట్నంలో భారతీయ విజ్ఞాన మండలి వారి ఆధ్వర్యంలో కౌశల్ క్విజ్ పోటీలలో భాగంగా రామనాధ్ సెకండరీ స్కూల్, ఎన్.ఎస్.టి.ఎల్. వారు ఈనెల 26 శనివారం క్విజ్ పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ పోటీలలో కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థినులు బి.గాయత్రి, 8వ తరగతి, బి.శ్రావణ లక్ష్మి, 9వ తరగతి, ఎన్.భారతి, 10వ తరగతి విద్యార్థుల టీమ్ ఈ క్విజ్ పోటీలలో పాల్గొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు అర్హత సాధించారు. కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం, ప్రిన్సిపల్ చంద్రకళ, ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## జీవీఎంసీ 1వ వార్డులో అన్న సంతర్పణ

**భీమునిపట్నం,నవంబర్ 27, ప్రభాతవార్త**



తగరపువలస 1వ వార్డు పరిధిలో గల బంగ్లామెట్ట లో ఉన్న శ్రీ దుర్గాదేవీ ఆలయం సన్నిధిలో నిత్య అన్న సంతర్పణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం చేపట్టబోయే అన్న సంతర్పణ కార్యక్రమం సీనియర్ నాయకులు 1వ వార్డు ప్రెసిడెంట్ అయిన జగ్గుపల్లి ప్రసాద్ ఆయన స్వతహాగా చేపట్టడం జరిగింది. జీవిఎంసి కో-ఆప్షన్ మెంబర్ మాజీ మున్సి పల్ చైర్మన్ అయిన కొప్పల ప్రభావతి రమేష్, ముఖ్య అతిథిగా విచ్చేసి భక్తులకు దైవ ప్రసాదం వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు భవాని, అయ్యప్ప మాలాధారులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సిఐటియు నూతన మండల కమిటీ ఎన్నిక

**జి.మాడుగుల, నవంబర్ 27 ప్రభాతవార్త**



కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకులు సాగిన ధర్మన్నపడాల్ డిమాండ్ చేశారు. ఆదివారం అల్లూరి జిల్లా జి.మాడుగుల మండలకేంద్రంలో గిరిజన సంఘం కార్యాలయంలో జి.మాడుగుల మండల 5వ సిఐటియు మహాసభ, మండల నాయకులు గెమ్మేలి మాధవరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా నాయకులు సాగిన ధర్మన్నపడాల్ మాట్లాడుతూ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని దానికి అనుగుణంగా సగటు కార్మికుడికి జీతభత్యాలు పెంచాలని ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీతాలు పెంచకపోగా కార్మికులకు కట్టు బానిసలుగా చేసేటువంటి ప్రక్రియ చేస్తున్నారని మండిపడ్డారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు జీతాలు పెంచవలసింది పోయి కుదించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. డిసెంబరు 2021న నూతనంగా ఏర్పడిన అల్లూరు జిల్లాలో కార్మిక మహాసభలు జరుగుతున్నాయని జయప్రదం చేయడానికి ప్రతి ఒక్క కార్మికుడు తరలిరావాలని పిలుపునిచ్చారు. సిఐటియు నూతన మండల అధ్యక్షులు గొంది చరణ్ కుమార్ కార్యదర్శి జగ్గందొర దీనబంధు మాట్లాడుతూ స్కీం వర్కర్లు, అంగన్వాడీలు ఆశా వర్కర్లు, వివో ఎలు కాఫీ లైజన్ వర్కర్లు కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి సిఐటియు సంఘం బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మిక హక్కులు చట్టాలు ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షణకు కనీస వేతనం రూ.26 వేలు సాధనకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీలు ఆశావర్కర్లు సిహెచ్‌డబ్ల్యులు వెలుగు వివోఏలు, కాఫీ లైజన్ వర్కర్లు పాల్గొని మండల మహాసభ జయప్రదం చేశారు.

## కొత్తపేట రామాలయంలో గీతా కంఠస్థ పోటీలు

**యలమంచిలి, నవంబర్ 27 ప్రభాతవార్త**



డిసెంబర్ 4న గీతా జయంతి సందర్భంగా పట్టణంలో కొత్తపేట వీధిలో గల రామాలయంలో విశ్వ హిందూ పరిషత్ వారి సౌజన్యంలో యలమంచిలి గీతా ప్రచార సమితి అధ్యక్షులు శిష్ట్లా సోమయాజుల ఆధ్వర్యంలో ఆదివారం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ శ్లోకాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 185 మంది పాల్గొనగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన సుమారు 20మంది విజేతలకు రిటైర్డ్ ఉపాధ్యాయులు, శిష్ట్లా సన్యాసి రావు, సావిత్రమ్మ, సుబ్బారావు చేతుల మీదగా అందజేశారు. శిష్ట్లా సోమయాజులు మాట్లాడుతూ వచ్చే నెల 4న గీతా జయంతి సందర్భంగా ఉదయం 6గం.ల నుంచి గాయత్రీ పరివార్‌చే హెూమం నిర్వహిస్తున్నామని, తదుపరి గీతా పూజ అనంతరం యలమంచిలి పట్టణ పురవీధుల్లో భారీ ఊరేగింపు జరగనున్నదని కనుక భక్తులు పాల్గొనాలని కోరారు. అలాగే ప్రతీ ఆదివారం, వేసవి సెలవుల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గీతా శ్లోకములు, విష్ణు లలితా సహస్రనామాలు, గోవిందనామాలు నేర్పించబడునని విద్యార్థులు పాల్గొనాలన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా రిటైర్డ్ ఉపాధ్యాయులు కామేశ్వరి, భవాని, సంగీత ఉపాధ్యాయులు సత్యరాజు, హిందీ ఉపాధ్యాయురాలు కనకమహాలక్ష్మి దేవి, గాయత్రి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయంగా ఎదగాలంటే ఐక్యమత్యంగా ముందడుగు వేయాలి

**భీమునిపట్నం, నవంబర్ 27 ప్రభాతవార్త**



నాగవంశీయులు రాజకీయంగా ఎదగాలంటే ఐక్యమత్యంగా పార్టీలకతీతంగా ముందడుగు వేయాలని భీమునిపట్నం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, జీవీఎంసీ రెండోవార్డ్ కార్పొరేటర్, టిడిపి ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి గాడు చిన్ని కుమారి లక్ష్మి అన్నారు. చిట్టివలస- తగరపువలస నాగవంశం సంక్షేమ సేవా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎర్నింటి వెంకటరావు, లచ్చుబుగత గణపతిరావు ఆధ్వర్యంలో తాళ్ళవలస లెజెండ్స్ హాసిని వర్మ గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన వన సమారాధనకి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. బీసీల్లో అత్యంత వెనకబడిన నాగవంశీయులకు తెలుగుదేశం పార్టీ ఎంతో గుర్తింపు ఇచ్చిందన్నారు. తెదేపా హయాంలోనే ఎందరో మున్సిపల్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు ఇతర ప్రజాప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహించారన్నారు. తనకు టిడిపి ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం రావడం నాగవంశీయులందరికి గర్వకారణం అన్నారు. ఆరు జిల్లాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉన్న ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే బీసీ-డీలో ఉన్న నాగవంశీయులను బీసీ-ఏలో చేర్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. గౌరవ అతిథిగా హాజరైన నాగవంశ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ బొడ్డు అప్పలకొండమ్మ మాట్లాడుతూ వైకాపా పాలనలోనే నాగవంశీలకు రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు లభించిందన్నారు. చైర్‌పర్సన్ పదవితో పాటు 12 మంది డైరెక్టర్లు వివిధ జిల్లాల నుంచి ప్రాతినిధ్యం వహించడం ద్వారా చట్టసభల్లో, అధికార కార్యక్రమాలలో నాగవంశీయుల సమస్యలను వివరిస్తున్నామన్నారు. భీమిలి జడ్పిటిసి సభ్యుడు, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ గాడు వెంకటప్పుడు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అందరం కలిసి కమ్యూనిటీ డెవలప్మెంట్‌కి పని చేయాలన్నారు. నాగవంశం సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు, ఉపాధ్యక్షుడు బొడ్డు అప్పలనాయుడు, పద్మనాభం మాజీ ఎంపీపీ కాళ్ల నగేష్ కుమార్, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవునాపు విజయ్, ఉత్తరాంధ్ర నాగవంశం సేవా సంఘం అధ్యక్షుడు, బిజెపి భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త కంటుభుక్త రామానాయుడు, నాగవంశం విశాఖ జిల్లా అధ్యక్షుడు గాడు శ్రీను, సింగనబంద సర్పంచ్ జీవి నారాయణ, మాజీ కౌన్సిలర్ చిలక నర్సింగరావు తదితరులు మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడిన నాగవంశీయులు అని రంగాల్లో ఎదగా లంటే దానికి రాజకీయ అధికారమే సరైన మార్గం అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక, మనోరంజక కార్యక్రమాలు, ఆర్కెస్ట్రా, లక్కీ డీప్ అలరించాయి. ఈ కార్యక్రమంలో చిట్టివలస తగరపువలస నాగవంశం సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు ఏర్నింటి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి లచ్చు బుగత గణపతిరావు, కోశాధికారి వై.అప్పారావు, గౌరవ అధ్యక్షులు చిలక నర్సింగరావు, ఉపాధ్యక్షులు నల్లి రవికిరణ్, నామాల తిరుపతిరావు, బోని శ్రీనివాస్(నేవీ), సిఐటియు డివిజన్ అధ్యక్షుడు ఎస్.అప్పలనాయుడు, ఎన్నింటి సత్తిబాబు, ఏ.ఎం.సి. వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, కాళ్ళ నగేష్ కుమార్, కె.సూరిబాబు గాడు సన్యాసి నాయుడు, గాడు ఆనంద్, కనకల అప్పలనాయుడు, వైజాగ్ ఆదర్శనగర్ నాయకులు, మాజీ రాష్ట్ర నాగవంశ సంఘ అధ్యక్షులు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాంభక్త కన్నారావు పాల్గొన్నారు.




**నర్సీపట్నం ప్రెస్‌క్లబ్ (ఏపీయుడబ్ల్యుజె) వన సమారాధనలో పాత్రికేయులనుద్దేశించి మాట్లాడిన సినీ నటుడు జెడీ నాయుడు, అనంతరం ఎడి బాబు ఆధ్వర్యంలో నాయుడును ఘనంగా సత్కరించిన నాతవరం ఏపీయుడబ్ల్యుజె సభ్యులు సిహెచ్ సి.బి.స్వామి, జోగినాయుడు, కిషోర్, కె.చంద్రరావులు ఉన్న దృశ్యం (నర్సీపట్నం-ప్రభాతవార్త)**

# టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిక

## - పార్టీలోకి ఆహ్వానించిన పెట్ల ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెం మండలం బయ్యవరానికి చెందిన 75 మంది టీడీపీ కార్యకర్తలు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పార్టీకి ఆహ్వానించారు. టీడీపీ మాజీ సర్పంచ్ రుత్తల జోగిరాజుతో పాటు 15 కుటుంబాలకు చెందిన 75 మంది పార్టీలో చేరారు. నర్సీపట్నం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో



శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు పట్ల ఆకర్షితులై ఈ 75 మందే కాదు అనేకమంది పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని, ఆనమ్మకంతోనే 175 సీట్లు సాధిస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నా రని, ఇది అక్షరాల నిజం కాబోతుందని అన్నారు. వైఎస్సార్ సీపీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో పనిచేయడం అదృష్టమన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ విజయానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

# అయ్యప్ప భక్తులకు తప్పిన పెను ప్రమాదం

7వపేజీ తరువాయి



ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. డిఎల్ పురానికి చెందిన అయినంపూడి అప్పల రాజు, గింజాల కనకారావు, దూళి హరిబాబు, గింజాల శివాజీ, గింజాల నానాజీలు తీవ్రంగా గాయపడ్డారు. వీరితో పాటు నెల్లిపూడికి చెందిన మేడిశెట్టి శ్రీనుకు బలమైన గాయాలయ్యాయి. ఒక్కసారిగా ప్రమాదం నుంచి అయ్యప్ప దీక్షా పరులు తేరుకోలేకపోయారు. ప్రయాణిస్తున్న బసు ్స



ప్రమాదానికి గురైందని భక్తుల కుటుంబ సభ్యులకు సమాచారం అందడంతో డిఎల్‌పురం, నెల్లిపూడి, గునిపూడి గ్రామాలు ఉలిక్కి పడ్డాయి. ఎవరి కుటుంబ సభ్యులు వారివారి కోసం ఆరా తీయడం మొదలుపెట్టారు. పెద్దప్రమాదం నుండి బయటపడ్డామని, ఏమీ జరగలేదని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. వీరందరికీ ఒంగోలు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించారు. అటు పోలీసులు, ఇటు వైద్యసిబ్బంది, స్థానికులు అప్రమత్తమై సేవలందించడం పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే మాజీ సర్పంచ్, జిల్లా టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ గింజాల శ్రీను, ఎంపిటిసి కొండ్ర కాసులు, హుటాహుటిన ఒంగోలు ప్రభుత్వ ఆస్పత్రికి బయలుదేరారు. ఆ సమయంలో జరిగిన ప్రమాదంపై ఆరా తీస్తూ, దీక్షా పరుల పరిస్థితిని, వారితో ఉన్న కుటుంబ సభ్యుల క్షేమాలను ముందుగా అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు కోసం మాజీ ఎమెల్యే, రాష్ట్ర టీడీపీ అధ్యక్షురాలు వంగలపూడి అనితకు టీడీపీ నాయకులు సమాచారం అందజేశారు. స్పందించిన ఆమె ఒంగోలుకు చెందిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే జనార్ధన్‌కు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న టీడీపీ నాయకులు దీక్షాపరులకు అటు వైద్య విషయంలోని, ఇటు సహాయక చర్యల్లోని నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా గింజాల లక్ష్మణరావు, కొండ్ర కాసులు, శ్రీనివాసరావులు ఒంగోలులో చికిత్స పొందుతున్న గ్రామస్థులను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వల్పగాయాలైన 20మంది దీక్షా పరులు శబరిమలకు మరో ప్రైవేటు మినీ ట్రావెల్స్‌లో బయలుదేరగా, తీవ్రంగా గాయపడిన ఆరుగురు మెరుగైన చికిత్స కోసం విశాఖకు తరలించారు.

**దేవుడు మా పట్ల దయచూపాడు..**

ఇంత పెద్ద ప్రమాదం నుంచి ఎవరికీ ఎటువంటి ప్రాణహానీ జరగకుండా బయటపడ్డామంటే ఆ స్వామి కరుణా కటాక్షం ఉండబట్టేనని దీక్షా పరులు తెలిపారు. కుటుంబ సభ్యులకు జరిగిన ప్రమాద వివరాలను తెలియజేస్తూ, ఎవరికీ ఏమీ జరగలేదని గ్రామం ఆందోళన చెందాలి ్సన అవసరం లేదని సమాచారం అందజేశారు. ఆందోళన చెందుతున్న కుటుంబ సభ్యులు దీక్షా పరులు చెప్పిన ధైర్యంతో ఊపిరి పీల్చుకున్నారు.

# రక్షప్లాజా దుకాణాల లీజుకు బహిరంగ వేలం

## అడ్మిన్ ఏడిసిపి ఏ.మార్కే రాజు

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగర పరిధిలో కేజీహెచ్ డౌన్, రక్ష ప్లాజా షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న షాపు నెం 01, 13లు లీజు నిమిత్తం బహిరంగ వేలం ప్రక్రియ నియమ నిబంధనలకు లోబడి నిర్వహించబడునని అడ్మిన్ ఏడిసిపి ఏమార్కే రాజు శనివారం ప్రకటనలో తెలిపారు. సదరు షాప్‌లకు అడ్వాన్సు చెల్లించి, ప్రతి సంత్సరం 10 శాతం అద్దె పెంచబడునవి పేర్కొన్నారు. కావున ఆసక్తి గల సభ్యులు నవంబర్ 29వ తేదీ ఉదయం 11 గంటలకు పోలీస్ బ్యారెక్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్‌లో బహిరంగ వేలంలో పాల్గొనాలని పేర్కొన్నారు.

# మ్యాగీతో తయారు చేయబడిన కెఎఫ్‌సి పాప్‌కార్న్ బౌల్

## -సమన్వయం మేమందరూ ఎదురుచూస్తున్నది

అల్లిపురం, నవంబర్ 27, ప్రభాతవార్త

ఈ సరికొత్త ఆఫరింగ్ కెఎఫ్‌సి యొక్క సిగ్నేచర్ చికిన్ పాప్‌కార్న్, దేశం అత్యంత అమితంగా ఇష్టపడే మ్యాగీ నూడల్స్ కలిపి ఒకటిగా తీసుకువస్తోంది మునుపెన్నడూలేని విధంగా మొట్టమొదటి సారిగా ఇండియ 2022 ఆకలవుతోందా ఐతే కెఎఫ్‌సి తీసుకుందాం ఎందుకంటే మొట్టమొదటిసారిగా ఏదైతే నిస్సందేహంగా 2022 యొక్క అత్యంత చారిత్రాత్మక సమన్వయముగా ఉందో అందులో కెఎఫ్‌సి ఇండియా మ్యాగీతో తయారు చేయబడిన కెఎఫ్‌సి పాప్‌కార్న్ బౌల్‌తో రంజింపచేయడానికి గాను నెస్సలితో బాగస్వామ్యం కుదుర్చుకొంది రెండు చిహ్నాత్మకమైన బ్రాండులు ఒకదాన్ని ఒకే ఒక్కదాన్ని సృష్టించడానికి చేతుల కలిపాయి. కాంబో కెఎఫ్‌సి సిగ్నేచర్ చికెన్ పాప్‌కార్న్, మ్యాగీ నూడల్స్ కలిపి కచ్చితమైన ఒక్క బౌల్‌లో వేడిగా ఉండే ఆవిర్లు గ్రక్కే మధురమైన మసాలే.

# గింజర్తి-బొర్రంపేట ప్రయాణం దారుణం

## హడలిపోతున్న జనం

కొయ్యూరు, ప్రభాతవార్త

'అమ్మో.. ఎంతపెద్ద గొప్పో, ఈ రోడ్డులో ప్రయాణంచేస్తే తమకు తప్పదేమో? ముప్పు' అంటూ మండలంలోని గింజర్తి-బొర్రంపేట మధ్య ప్రయాణమంటేనే ప్రజలు హడలెత్తిపోతున్నారు. మండలంలోని ఆడాకుల, ఆర్.కొత్తూరు, బాలారం, కంఠారం, బకులూరు, కొమ్మిక పంచాయితీల పరిధిలోని పలుగ్రామాల ప్రజలు మండలకేంద్రమైన కొయ్యూరుకు రాకపోకలు సాగించాలంటే గతంలో గొలుగొండ మండలం, కృష్ణదేవిపేట మీదుగా ఉన్న ప్రధానరోడ్డుపైనే ఆధారపడేవారు. గొలుగొండ మండలం చోద్యం నుంచి మండలంలోని బాలారం, కంఠారం, కొమ్మిక, బొర్రంపేటల మీదుగా చింతలపూడికి సుమారు పదేళ్లక్రితం లింకురోడ్డు నిర్మాణం జరిగింది. ఈ రోడ్డు నిర్మించడంతో ఈ ఆరు పంచాయితీల ప్రజలు మండలకేంద్రానికి రాకపోకలు సాగించడం చాలా సునాయాసమైంది. సమయ, దూరభారం బాగా తగ్గిపోయాయి. వీరి ఆనందానికి గింజర్తి, బొర్రంపేట గ్రామాల మధ్యగల గొప్పు(అప్పు) కళ్లెంవేసినట్టయింది. ఒక్కసారిగా సుమారు యాభైఅడుగుల ఎత్తుగల గొప్పుకావడంతో వాహనాలు అతికష్టంమీద ఈ గొప్పును దాటుతున్నాయి. దీనికితోడు ఇటీవల రోడ్డుపూర్తిగా శిధిలమవడంతో రాళ్లుతేలిపోయి మరికొంత అదనపు ఇబ్బందిగా మారింది. వాహనం అదుపు తప్పిందా, అంతే సంగతులు అన్నట్టుగా మారింది. దీనితో ఈ రోడ్డుగుండా ప్రయాణమంటే ప్రజలు భయపడిపోతున్నారు. ప్రజాప్రతినిధులు, ఇంజనీరింగుఅధికారులు స్పందించి ఈ గొప్పు ఎత్తును కనీసం అయిదు అడుగులు తగ్గించడంతో పాటు, మరమ్మతుపనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# గెలుపే లక్ష్యం.. 2024లో వైసీపీ జెండా ఎగరాల్సిందే

7వ పేజీ తరువాయి

నియమించాలని అధినేత నిర్ణయించుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈనేపథ్యంలో కొన్ని నియోజకవర్గాల్లో కొత్త ముఖాలు తెరపైకి వచ్చే అవకాశమున్నట్టు తెలుస్తోంది. నిర్ణయించుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈనేపథ్యంలో కొన్ని నియోజకవర్గాల్లో కొత్త ముఖాలు తెరపైకి వచ్చే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

# అనంతగిరి ఘాట్ రోడ్డు టైడాలో బస్సు దగ్ధం

7వ పేజీ తరువాయి

చేశారు. అప్పటికే బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాద సంఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. విజయనగరం జిల్లా చిల్లూరు గ్రామానికి చెందిన 24మంది పర్యాటకులు విశాఖ రణదీప్ ట్రావెల్స్ బస్సులో అరకులోయ అందాలను తిలకించడానికి వచ్చేశారు. తిలకించి తిరిగి స్వగ్రామానికి ప్రయాణిస్తుండగా అనంతగిరి దాటి టైడ సమీపానికి చేరుకునే సమయంలో బస్సులో ఉన్నట్టుండి మంటలు చెలరేగాయి. దీంతో ఆందోళనకు చెందిన 24 మంది ప్రయాణికులు ఏం జరుగుతుందో తెలియక ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బస్సు దిగి చీకట్లో దూరంగా పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరిగినప్పటికీ పర్యాటకులకు చెందిన లగేజీతో పాటు బస్సు పూర్తిగా దగ్ధమయ్యింది. ప్రమాద సంఘటనను తెలుసుకున్న రైల్వే సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. టైడా సమీపంలోయ పర్యాటకుల బస్సు దగ్ధం కావడంతో రాకపోకలకు కొంతవరకు అంతరాయం ఏర్పడింది.

# వైసీపీలోకి 'గంటా'..!

7వ పేజీ తరువాయి

తరువాత 2014 ఎన్నికల సమయంలో ఇద్దరూ కలిసి మరి కొంత మంది నేతలతో పాటుగా టీడీపీలో చేరారు. ఆ సమయంలోనే అవంతి తిరిగి తాను భీమిలీ నుంచి పోటీకి సిద్ధపడగా... అనూహ్యంగా అవంతి తరుపున గంటా టీడీపీ అధినేత చంద్రబాబుతో చర్చలు జరిపి అనకాపల్లి ఎంపీగా అవంతిని పోటీకి దింపారు. ఇక చంద్రబాబు కేబినెట్‌లో గంటా మంత్రి కాగా... అవంతి ఎంపీగా ఢిల్లీకి వెళ్లారు. ఆ తరువాత క్రమేణా ఇద్దరి మధ్య గ్యాప్ పెరిగింది. ఇక 2019 ఎన్నికల సమయంలో తిరిగి భీమిలీ సీటు హామీతోనే అవంతి శ్రీనివాస్ టీడీపీ నుంచి వైసీపీలో చేరి ఆ సీటు నుంచి 2019 ఎన్నికల్లో గెలిచారు. గంటా వైసీపీలోకి రావటంపైన తొలి నుంచి అవంతి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా విశాఖ వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న అవంతి స్థానంలో పంచకర్ల రమేష్‌బాబు నియమితులయ్యారు. ఆయన గంటాకు సన్నిహితులు. గంటా రాక ఖాయమైన సమయంలో అవంతి నిర్ణయం కీలకం కానుంది.

**సీనియర్ మంత్రి రాజీ ఫార్ములా....**

గంటాను వైసీపీకి తీసుకొచ్చే క్రమంలో సీనియర్ మంత్రి కీలక పాత్ర పోషించారు. గతంలో గంటాతో కలిసి మంత్రి వర్గ సహచరుడిగా ఆయన పనిచేశారు. ఇప్పుడు గంటా రాకను వ్యతిరేకిస్తున్న అవంతి తోనూ చర్చలు జరిపినట్లుగా తెలుస్తోంది. అవంతికి నష్టం లేకుండా గంటాకు ఆయనతో వచ్చే నేతలకు ఇప్పుడు గంటా రాకను వ్యతిరేకిస్తున్న అవంతితోనూ చర్చలు జరిపినట్టుగా తెలుసోతంది. అవంతికి నష్టం లేకుండా గంటాకు ఆయనతో వచ్చే నేతలకు పార్టీలో సర్దుబాటు ఉంటుందని హామీ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. వచ్చే ఎన్నికలు కీలకం కావడం.. అందునా విశాఖ నగరంలో వైసీపీకి గెలుపు ప్రతిష్టాత్మకం కావడంతో పార్టీలో చేరికలు తప్పవని చర్చించినట్లు తెలుస్తోంది. అందునా టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కావడంతో సైకలాజికల్‌గా టీడీపీ పైన పైచేయి సాధించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది. విశాఖ జిల్లాకు చెందిన మరో టీడీపీ సీనియర్ నేత కూడా వైసీపీతో టచ్‌లోకి వచ్చినట్లు చెబుతున్నారు. అటు చిరంజీవితో ఉన్న సత్సంబంధాల కారణంగా... మెగాస్టార్‌తో చర్చల తరువాత గంటా అధికారికంగా తన నిర్ణయం వెల్లడించే అవకాశం కనిపిస్తోంది.

# ఇంటిరీయమ్ ఆర్డర్ అంటూ... అనకాపల్లి, పూల్‌బాగ్‌లో దౌర్జన్యకాండ!

7వపేజీ తరువాయి

అంటూ కొందరూ జేసీబీలతో చదునుచేయడానికి పూనుకున్నారు. దేవస్థానం అమర్చిన బోర్డులను సైతం తొలగిస్తున్న విషయం శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం అధికారులతో పాటు ట్రస్టుబోర్డు సభ్యులకు తెలియడంతో.. నగరం నుంచి అనకాపల్లిలోని పూల్‌బాగ్‌లో వున్న స్థలానికి చేరుకున్నారు. అయితే.. ఇంటిరీయం ఆర్డర్ వుందంటూ ట్రస్టుబోర్డు సభ్యులతో పాటు అధికారులపై దాడి చేసే ప్రయత్నం చేశారు. యధాస్థితి కొనసాగించాలంటూ ఆర్డర్ చూపిస్తూ... ఆ భూమి మాదీ అంటూ కొందరు దేవస్థానం అధికారులతో పాటు ట్రస్టుబోర్డు సభ్యులతో వివాదానికి దిగారు. వాస్తవంగా యాధాస్థితి అంటే.. ఇప్పటికే వుండే స్థితి అన్నమాట. అయితే... ఇప్పటికే వున్న స్థితి అంటే ఫెన్సింగ్.. బోర్డులను తొలగించి... కొత్త బోర్డులను ఏర్పాటు చేసేశారు. కోర్టులో కొత్త వివాదంగా ఇంటీరియమ్ ఆర్డర్‌ను చూపిస్తూ... దౌర్జన్యం చేసేందుకు పూనుకున్నారు కొందరు. అయితే... దౌర్జన్య కాండ సాయంత్రం వరకూ కొనసాగింది. ఇదే విషయాన్ని దేవస్థానం ఈఓ పోలీసులకు ఫిర్యాదు రూపంలో తెలియజేయడంతో... వారు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సాయంత్రం పొద్దుపోయే సమయానికి... మరోమారు స్థలం మాదంటూ పేర్కొన్న వారి అనుచరగణం మూకుమ్మడిగా అక్కడున్న దేవస్థానం అధికారులతో పాటు ట్రస్ట్‌బోర్డు సభ్యులపై దాడిచేసే ప్రయత్నంచేశారు. సంఘటన జరిగిన ప్రాంతంలో వున్న పోలీసులు వారిని నిలువరించారు. వారి ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించి... అక్కడున్నవారిని పోలీసులు తరిమికొట్టారు. ఎట్టకేలకు వివాదం సద్దుమణిగింది. ఆదివారం రాత్రికి సద్దుమణిగినా... ఏళ్ళ తరబడి వివాదం రేపిన దేవస్థానం వ్యతిరేక వర్గం... ఎత్తులకు పైఎత్తులు వేస్తూ దేవస్థానానికి చెందిన ఖరీదైన భూమిని కైవసం చేసుకొనేందుకు ప్రయత్నాలు చేస్తారనే వాదన కనిపిస్తోంది. శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం వర్గాలు ఎటువంటి చర్యలు చేపడతారనేది తెలియాల్సి వుంది.

# ఏపీలో సాగుతున్నది రాజ్యాంగబద్ధ పాలన!

7వ పేజీ తరువాయి

భయోత్పాతానికి గురిచేసే చర్యలకు పాల్పడడమని చదువున్నాం. అయితే, అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏదీ ఉగ్రవాదానికి ఊతం ఇవ్వదని గ్లోబల్ లెవెల్లో పేరుమోసిన నారా వారికి తెలియదా? అని ప్రశ్నించారు. ఒక పక్క రాష్ట్రంలో అటవిక, అరాచక పాలన సాగుతోందని అబండాలు చేస్తూనే, మరో పక్క న్యాయస్థానాలు కొన్ని కేసుల్లో ప్రభుత్వాన్ని తప్పుపట్టే స్థితిలో ఉన్నాయని చంద్రబాబు చెప్పడం ఆయన పరస్పర విరుద్ధ వాదనలకు దర్పణం పడుతోందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ప్రోత్సాహంతోనే కనుక రాజ్యాంగ విరుద్ధ కార్యకలాపాలు సాగితే అన్ని వ్యవస్థలూ కూలిపోతాయనీ, కోర్టులు, పాలకపక్ష వ్యతిరేక తీర్పులు ఇవ్వడం సాధ్యం కాదనే విషయం సాధారణ పౌరులందరికీ తెలుసునని పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభం ఉన్న ఈ వృద్ధ నేత అన్నీ తెలిసీ కూడా రాజ్యంగం సాక్షిగా క్రజలకు అబద్ధాలను లేఖలో రాసి చెప్పడం దారుణమనే చెప్పారు. తాను సిఎంగా ఉన్న 2014-19 మధ్య కాలంలో కొత్త రాజధాని ఏర్పాటుకు స్థల నిర్ణయం నుంచి అనేక సాధారణ విషయాల్లో ప్రధాన ప్రతిపక్షంతో సంప్రదించినది లేదని గుర్తుచేశారు. బహుళపక్ష పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రధాన ప్రతిపక్షానికి కూడా ప్రధాన పాత్ర వుంటోందని విషయం కావాలని ఆయన విస్మరించారన్నారు. గత మూడున్నరేళ్ళ అందరితో చర్చించి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడమేకాక, వాటిని అమలు పరుస్తోందన్నారు. ఒకవేళ అభ్యంతరకరమైనవనీ భావించిన నిర్ణయాలను న్యాయస్థానాలు తప్పుపడుతున్న సందర్భాలనూ చూస్తున్నాం, ప్రభుత్వం న్యాయస్థానాలు ఆదేశాలకు అనుగుణంగా తన కార్యక్రమాలు, ర్యలను తగిన విధంగా సవరించుకున్న సందర్భాలూ ఉన్నాయన్నారు. పాలన ఇంత సజావుగా, జనరంజకంగా, రాజ్యాంగబద్ధంగా సాగుతుండగా రాష్ట్రంలో అరాజక పాలన సాగుతోందని ప్రతిపక్షనాయకుడు తన బహిరంగ లేఖలో ఆరోపించడం అఖిలాంధ్ర ప్రజానీకాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. ఎన్నికలు ఏడాదిన్నరో వస్తున్నాయ్, ఇప్పుడైనా పద్ధతిగా వుంటే ప్రతిపక్షానికి అసెంబ్లీలో అతి స్వల్ప ప్రాతినిధ్యమైనా దక్కుతుందని ఒరిజినల్ చంద్రగిరి చంద్రయ్య గ్రహిస్తే ప్రజలు సంతోషిస్తారని విజయసాయిరెడ్డి అన్నారు.

# ఈ కల్వర్టు నిర్మాణం ఇక కలేనా..?

## పూర్తిగా శిధిలమైన చింతలపూడి-గింజర్తి గ్రామాల మధ్య కల్వర్టు

కొయ్యూరు, ప్రభాతవార్త

పూర్తిగా శిధిలమైన కల్వర్టుతో తమరాకపోకలకు ఇబ్బందిగా ఉందని వాహనచోదకులు ఎంత మొరపెట్టుకున్నాసరే పాలకులనుండిగాని, అధికారులనుండిగాని ఎటువంటి స్పందనలేకపోవడంతో ఇక కల్వర్టు నిర్మాణం కలగానే మిగిలిపోవాల్సిందేనంటూ ఆ వాహనచోదకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చింతలపూడి పంచాయితీ, గింజర్తి-చింతలపూడి గ్రామాలమధ్యగల కల్వర్టు పూర్తిగా శిధిలావస్థకు చేరుకోవడంతో ఈ రోడ్డుద్వారా ప్రయాణం చేయాల్సిన వాహనచోదకులు తప్పనిసరి పరిస్థితుల్లో సింగరాళ్లపాడు, లొద్దిపాకలు మీదుగా మరికొన్ని కిలోమీటర్లు దూరం ఎక్కుగా ప్రయాణం సాగించాల్సి వస్తుంది. ఈ కల్వర్టు నిర్మాణం చేయాలంటూ ఈ ప్రాంతవాసులు ఎన్నిమార్లు మొరపెట్టుకున్నాసరే నేటికీ ఈ కల్వర్టు నిర్మాణదిశగా ఎటువంటి చర్యలు కనబడకపోవడంతో స్థానికులు తీవ్రవిచారం వ్యక్తంచేస్తున్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## - అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తా

## - నర్సీపట్నం ఆర్డీఓ జయరాం

నర్సీపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త




సమాజం కోసం నిరంతరం పనిచేస్తున్న పాత్రికేయుల కోసం వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అర్హత కలిగిన ప్రతీ పాత్రికేయుడకు ఇళ్లస్థలాలు కేటాయిస్తామని నర్సీపట్నం ఆర్డీఓ హెచ్.వి.జయరాం అన్నారు. ఏపియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో నర్సీపట్నం ప్రెస్‌క్లబ్ పాత్రికేయులు ఆదివారం నాతవరం తాండవ రిజర్వాయర్ వద్ద నిర్వహించిన ఆత్మీయ వన సమారాదన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న విలేఖరులు ఎన్నో కష్టనష్టాలు ఓరుస్తున్నారని, అటువంటి వారిని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రముఖ సినీనటుడు జోగి



నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం పాత్రికేయులకు అండగా నిలవాలని కోరారు. వారి కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకోవాలని సూచించారు. ఆ కార్యక్రమంలో ఎస్.ఐ లక్ష్మీనారాయణ, ఎంపిపి సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పిటిసి కరక సత్యనారాయణ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మైనం గోపీలు మాట్లాడారు. ఈ సభలో రాష్ట్ర సమాచార శాఖా మంత్రి వేణుగోపాల్ ఉమ్మడి జిల్లాల విషయంలో బస్‌పాస్‌ల రాయితీల విషయంలో స్పందించిన తీరుపట్ల అభినందనీయమన్నారు. అటువంతి మంత్రి పాత్రికేయుల పక్షాన ఉండటం సంతోషమన్నారు. అనంతరం ఆర్డీఓ, జోగినాయుడు, మండల ప్రజాప్రతినిధులను ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నానాజీ, ఏ.డిబాబు, స్వామినాయుడు, పద్మరాజు, త్రిమూర్తులు, హుస్సేన్‌లు సత్కరించారు. ముందుగా ఇటీవల గుండెపోటుతో మరణించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి రాము మృతిపట్ల సభ ఘనంగా నివాళులర్పించింది. జిల్లా అధ్యక్షులు సిహెచ్ఎల్‌బి స్వామి, ప్రధాన కార్యదర్శి పెంటకోట జోగినాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యదర్శి చింతల కిషోర్, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కోరాడ చంద్రరావు యూనియన్ కార్యకలాపాలపై మాట్లాడారు. నర్సీపట్నం, చోడవరం నియోజకవర్గ నలుమూలల నుంచి పాత్రికేయులు పాల్గొన్నారు.

# కారు ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు మృతి





7వపేజీ తరువాయి

ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడ మృతి చెందినట్టు తెలియజేశారు. పలుమార్లు మృతుల బంధువులు తమకు న్యాయంజరగాలని, కార్ డ్రైవర్‌ను తమకు అప్పజెప్పాలని నిరసిస్తూ జాతీయ రహదారిని పలుమార్లు దిగ్బంధం చేయడంతో పోలీసులు వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు.








సమాచారాన్ని తెలుసుకున్న డిఎస్పీ శ్రీనివాసరావు సంఘటనా స్థలాన్ని సందర్శించి జాతీయ రహదారిపై నిరసన చేస్తున్న మృతుల బంధువులకు సర్దిచెప్పే ప్రయత్నం చేసి, తమ పరిధిలో మృతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. రూరల్ ఎస్సై సన్నిబాబు, టౌన్ ఎస్సై పాపినాయుడు, పోలీసు సిబ్బంది సంఘటనా స్థలంలో ఉన్నారు.

# ఆదమరిస్తే అంతేసంగతులు

## - పట్టుతప్పితే పరలోకానికే - ప్రమాదమని తెలిసినా తప్పని ప్రయాణం

## - ప్రైవేటు వాహనాలను నియంత్రించలేకపోతున్న అధికారులు

## - నిధులు మంజూరై టెండర్లు ఖరారైన ప్రారంభం కాని బూసిపుట్టు రోడ్డు

ముంచగిపుట్టు, ప్రభాతవార్త



వేలకురాని బస్సులు వచ్చిన బస్సుకూడా ఏదోచోట మరమ్మతులకు గురై నిలిచిపోవటంతో పాటు తారురోడ్డు ఉన్న గ్రామాలకు రవాణా సదుపాయం లేకపోవడంతో విసిగిపోయిన ప్రజలు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రమాదాల బారిన పడుతున్నారు. మండలంలో బరడా, లక్షీపురం, వనుగుమ్మ, పెదగూడా, కిలగాడ, సుజనకోట, సుజనపేట, దోడిపుట్టు పంచాయతీలకు పక్కాతారురోడ్లు ఉన్నాయి. ఐతే ఈ పంచాయతీలకు ఆనుకుని పదులసంఖ్యలో గ్రామాలు ఉన్నాయి. తరురోడ్డు సదుపాయం ఉన్నా రవాణా సదుపాయం లేకపోవటంతో ఆయా గ్రామాలప్రజలు వారపుసంతనాడైనా, ఇతరసమయాల్లో మండకేంద్రానికి చేరాలంటే పైవేటువాహనాలను ఆశ్రయించకతప్పడంలేదు. ఇదేఅదునుగా చేసుకుని ప్రైవేటు వాహన దారులు అధికమొత్తంలో డబ్బులు గుంజటమే కాకుండా పరిమితికిమించి ప్రయాణికులను ఎక్కించి ప్రమాదాలను తెచ్చిపెడుతున్నారు. ఇదిలా ఉండగా మండలంలో రూడకోట, కుమడ, బూసిపుట్టు ఒడిశా ప్రాంతంమైన బెజ్జింగి తదితర ప్రాంతాలకు గిరిజనులు ఎక్కువగా ప్రయాణాలు సాగిస్తూ ఉంటారు. ఆయా ప్రాంతాలకు సరైన రోడ్డు సదుపాయం లేకపోవటంతో అర్‌టిసి బస్సులు నడపకపోవటంతో ఆది, సోమ, మంగ్ల వారాల్లో బెజ్జింగి, రూడకోట, బూసిపుట్టు వారపు సంతకు అధిక సంక్యలో గిరిజనులు వస్తూ ఉంటారు. వారిని గమ్యస్థానాలు చేర్చాలంటే ప్రైవేటు వాహనాలే సరన్యం ఇదే అదునుగా చేసుకునే ప్రైవేటు వాహనదారులు గతుకుల రోడ్లలో కండీషన్‌లో లేని జీపులు, వ్యాన్లు, నడపడమే కాకుండా లైసెన్సు, అనుభవం లేని మైనర్ డ్రైవర్లను ఎక్కిస్తూ ప్రమాదాలకు కారణమౌతున్నారు. ఇదిలా ఉండగా ప్రధాన రహదారుల్లో మలుపుల వద్ద ఆర్‌అండ్‌బీ అధికారులు హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతోపాటు రహదారి వెంబడి తుప్పలు తొలగించక పోవటంతో ఎదురుగా వచ్చేవాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గత ఏడాది జిల్లాకలెక్టర్ యువరాజ్ పాడేరు ఐ.టి.డి.ఏ పివో హరినారయన్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు మండలంలోని పలు మారుమూల ప్రాంతాల్లో పర్యటించి రహదారులు మెరుగుపరిచి రవాణా సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ రోడ్డు పనులు ప్రారంభం కాకపోవటంతో అగతుకుల రోడ్డులోనే ప్రయాణాలు సాగిస్తూ ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. దీంతో గత్యంతరంలేని ప్రయాణికులు ప్రమాదని తెలిసినా తప్పనిపరిస్థుతుల్లో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుసదుపాయం ఉన్నగ్రామాలకు బస్సు, రవాణా సదుపాయం కల్పించాలని అలాగే రహదారులను మెరుగుపరిచి ప్రమాదాల నుంచి తమను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మన్యంలో పర్యాటకుల సందడి




**సీతంపేట,ప్రభాతవార్త నవంబర్ 27 :**
సీతంపేట మన్యంలోని పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులు సందడి నెలకొంది.వీకెండు ఆదివారం మన్యంలో పేరొందిన సున్నపుగెడ్డ,మెట్టుగూడ,ఆడలీ వ్యూపాయింట్,ఎన్‌టిఆర్ అడ్వంచర్ పార్క్‌కు పర్యాటకులు పోటెత్తారు.జలపాతాల అందాలను తిలకించేందుకు మహిళలు,చిన్నారులు ఎగబడ్డారు.అలాగే స్థానిక ఎన్‌టిఆర్ అడ్వంచర్ పార్క్‌లో ఉన్న సాహసోపేతమైన క్రీడల్లో చిన్నారులు,మహిళలు ఉత్సాహంగా పాల్గొని వీకెండును ఎంజాయ్ చేసారు.పర్యాటకులు పర్యాటకు ప్రాంతాలకు పోటెత్తడంతో స్థానిక పోలీసులు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు.ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేసారు.పర్యాటక ప్రాంతాల వద్ద ఆకతాయిల అల్లర్లు లేకుండా స్థానిక ఎస్సై నీలకంఠరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గస్తీ ముమ్మరం చేసారు.

## ఉచిత వైద్య శిబిరంలో 160 మందికి పరీక్షలు



**ఇచ్ఛాపురం, నవంబర్ 27 ప్రభాతవార్త :**
స్థానిక గాంధీపార్కుకు ఎదురుగా గల శిబిరంలో ఎఆర్ఎస్ సూపర్ స్పెషాలిటీ క్లీనిక్ ఉచిత లీవర్ సంబంధిత వ్యాధుల పరీక్ష శిబిరం నిర్వహించింది. గ్యాస్ట్రో లివర్ కేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 160 మందికి హెపటైటిస్ బి మరియు సి రక్తపరీక్షలు, బాడీ ఫ్యాట్ రీడింగ్, ఫైబ్రా స్కాన్ పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ టి.వి.ప్రదీప్ ఈ పరీక్షలు నిర్వహించారు. జీర్ణకోశ లివర్ పాంక్రియస్ మరియు ఎండోస్కోపి నిపుణులు పర్యవేక్షణలో నిర్వహించిన పరీక్షల్లో రోగులు సేవలు వినియోగించుకున్నారు.

### అంబేద్కర్ పూలే వారసుల
## ఐక్యవేదిక కుటుంబాల ఆత్మీయ కలయిక



**కొత్తూరు, నవంబర్ 27 ప్రభాతవార్త**
కొత్తూరు మండలంలోని నేరడి గ్రామ శివారులో మామిడితోటలో ఆదివారం అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఐక్యవేదిక కుటుంబాల ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇంతమంది కుటుంబాలు ఒక చోట చేరి వారి కష్టసుఖాలు పంచుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రధానంగా అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ ఐక్యవిక కుటుంబాల్లో ఉన్న ఏ ఒక్క కుటుంబానికైనా ఏ సమస్య వచ్చినా మేమున్నామన్న భరోసా ఇస్తూ వీలైనంతగా ఆదుకోవడమే ఐక్యవేదిక ముఖ్య ఉద్దేశమన్నారు. అంబేద్కర్ పూలే ఐక్యవేదికలో అంతా ఐకమత్యంగా సంఘటితంగా ఆపదలో ఉన్న వారిని వీలైనంత మేర సహాయం చేయడమే ప్రధాన అంశాలన్నారు. వీటితో పాటు సంఘ బలోపేతానికి అవసరమైన సలహాలు, సూచనలను హాజరైన కుటుంబాల నుంచి తీసుకుని సంఘాన్ని పటిష్టపరిచే చర్యలు తీసుకోవడం ఆత్మీయ కలయికలో విశేషం. అంబేద్కర్ పూల వారసుల ఐక్యవేదిక సంఘ బలోపేతానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. అంతకంటే ముందు బొడ్డేపల్లి వెంకటి దుర్గాశి జమ్మయ్య మాస్టర్‌లు సంయుక్తగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆత్మీయ కలయికలో హాజరైన వారంతా వారి కుటుంబ సభ్యులతో వ్యక్తిగత పరిచయాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో అంబేద్కర్ పూలే ఐక్యవేదిక సంఘ అధ్యక్షులు జె.తిరుపతిరావు, ఉపాధ్యక్షులు వై.ఉషారాణి, గౌరవ అధ్యక్షులు ఆర్.ఆనందరావు, కార్యదర్శి టి.రవి, కోశాధికారి టి.అనిల్‌కుమార్, సహాయ కోశాధికారులు ఎస్.నారాయణ రావు, కె.క్రాంతికుమార్ పర్యవేక్షకులు బి.రామకృష్ణ, సభ్యులు కె.నాగభూషణరావు, జి.శ్రీను, జి.పాపారావు, భీష్మ, ఎ.బయ్యన్న,పి. బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ముఖ్యమంత్రిని కలుస్తాము



**మందస, నవంబర్ 27 ప్రభాతవార్త :**
దున్నవూరు పంచాయతీ పరిధిలో గల తీర ప్రాంతం నందు పలాస నియోజకవర్గపు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. మంత్రి అప్పలరాజు గెలుపుకు కారణమైన పలాస పట్టణ సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మంత్రి అవినీతికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గెలుపుకు కారణమైన వారిని దూరం చేసి పార్టీకి ద్రోహం చేసే వారిని దగ్గరికి చేర్చుకున్నారని వాపోయారు. త్వరలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలుస్తామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌తో పాటు అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షులు నీలకంఠం, ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా హీరో కృష్ణ సంతాప దినాలు



**ఇచ్ఛాపురం, నవంబర్ 27 ప్రభాతవార్త :**
సినీనటులు సూపర్‌స్టార్ కృష్ణ సంతాప దినాలు ఘనంగా నిర్వహిం చారు. టౌన్‌వైడ్ కృష్ణ అండ్ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఆయన మృతికి సంతాపంగా ఈ నెల 15న సంతాప శిబిరం ఏర్పాటుచేసిన సంగతి తెల్సిందే. ఆదివారం ఆయన పెద్దఖర్మ సందర్భంగా మరోమారు బస్టాండ్‌లో శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించారు. తోణంగి శంకరరావు ఆచారి, కల్లేపల్లి శ్రీను, పింటు గౌడో, నరహరి గౌడో, అడ్డు గౌడో, పసుపురెడ్డి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాహనాలు వేలం

**కోటబొమ్మాళి, నవంబర్ 27 ప్రభాతవార్త :**
వివిధ కేసుల్లో పట్టుబడి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఉన్న మూడు ద్విచక్ర వాహనాలను నేడు సోమవారం ఉదయం పది గంటలకు వేలం వేయనున్నట్లు ఎస్సై షేక్ ఖాదర్‌భాషా తెలిపారు. మద్యం తరలిస్తుండగా ఒక టీవిఎస్, రెండు స్కూటీలు పట్టుకున్నారు. ఆసక్తి గల వారు ఈ వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

## మరమ్మతులు శూన్యం



**ఆమదాలవలస, నవంబర్ 27 ప్రభాతవార్త :**
మండలంలో అలికాం-బత్తిలి రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. ఈ రహదారి పనులను ఈ ఏడాది రెండు కోట్ల రూపాయలతో చేపట్టారు. రహదారి పనులు చేపట్టిన మూన్నాళ్లకే రోడ్డు అంతా ముక్కలు కావడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి అంతా గోతుల మయంగా మారడంతో పనుల్లో నాణ్యత లేదని మాటలు వినిపిస్తున్నాయి. గోతులమయంగా మారిన రహదారి వద్ద సంబంధిత కాంట్రాక్టర్ మరమ్మతులు చేపట్టాల్సి ఉన్నా అవేవీ చేయకుండా గోతుల్లో రెడ్ మిక్స్ వేసి గాలికి వదిలేశారు. రోడ్డుపై ఎలా రాళ్లు వేయడం వలన ప్రయాణీకులు అష్టకష్టాలు పడుతున్నారు. మరోవైపు ప్రయాణీకులు ప్రమాదాలకు గురవుతున్నట్లు వాపోతున్నారు. రెండు కోట్ల రూపాయలతో రహదారి పనులు చేపట్టినా గతం కంటే అధ్వాన్నంగా ఉండడంతో రహదారి పనులు కేవలం కాంట్రాక్ట్ జేబుల్లోకి తప్ప మరి ఎవరికి ఉపయోగం లేదని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులు జరిగే సమయంలో సంబంధిత ఆర్‌అండ్‌బి జెఇ పర్యవేక్షణ చేయాలి. ఈ పనులు అధికారుల పర్యవేక్షణలో జరగకపోవడం వలనే అధ్వాన్నంగా తయారైనట్లు ప్రయాణీకులు వాపోతున్నారు. రోడ్డు నాణ్యతపై సంబంధిత విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేస్తే పూర్తి వివరాలు వెలుగులోకి వస్తాయని పలువురు ప్రయాణీకులు చెబుతున్నారు.

## చేసిన సేవలే గుర్తింపునిస్తాయి
### -రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు 'మరిచర్ల'కు ఘన సన్మానం



**వీరఘట్టం, నవంబర్ 27 ప్రభాతవార్త :**
పదవీ కాలంలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని, ఇదే ఉన్నతికి నిదర్శనమని పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు. ఆదివారం మండలంలోని చిట్టపులివలస బస్ షెల్టర్ తోట సమీంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత ఉపాధ్యాయులు మరిచర్ల జగన్మోహనరావు దంపతులను ఘనంగా సన్మానించిన సందర్భంగా మాట్లాడారు. ఈయన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ సంఘాలకు ఎన్నో సేవలందించారని, ఉపాధ్యాయుల తరపున నిలబడి పోరాడి సమస్యలు నివృత్తిని చేశారని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలతో పాటు పాఠశాలలు బలోపేతానికి తన వంతు కృషి చేయడమే గాకుండా విద్యార్థుల మేదస్సును పదును పెట్టేందుకు నూతన పోకడలతో విద్యనభ్యసించే విధంగా ఉపాధ్యాయులను తర్ఫీదు నిచ్చారన్నారు. పదవీ విరమణ పొందినప్పటికీ ఉపాధ్యాయుల సమస్యలకు సలహాలు, సూచనలు అందించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా జగన్మోహనరావు దంపతులను దుశ్శాలువతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ అధ్యక్షులు మండల మురళి, ప్రధాన కార్యదర్శి రఘు, మండల ధనుంజయనాయుడు, ఆర్థిక కార్యదర్శి దత్త వెంకట నాయుడు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారులపై నూర్పు కల్లాలు



**పాతపట్నం, నవంబర్ 27 ప్రభాతవార్త :**
జాతీయ రహదారిపై మరియు గ్రామీణ రహదారుల్లో రైతులు పంట కోతకు రావడంతోనే సొంత కల్లాలు విడిచిపెట్టి మెయిన్‌రోడ్డు సదుపాయంగా ఉంటుందని రోడ్డుపైనే కోసిన వరి ఆరబోసి ధాన్యం కుప్పలు వేయడం వలన అనునిత్యం ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. చోడి కంకె, జొన్నకంకె, తట్టీ వంటి పంటలు అనేక ప్రాంతాల్లో రోడ్డుపైనే కల్లాలుగా వాడుకుంటున్నారు. తద్వారా రాత్రి వేళల్లో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు గాయాల పాలై కొందరు ఆసుపత్రికి వెళ్తుండగా మరికొందరు తిరిగిరాని లోకాలకు వెళ్తుండడం పరిపాటయ్యింది. అసలే చలి దీనికి తోడు దగ్గరికి వచ్చిన వరకు కుప్పలు కనబడక పోవడం సడన్ బ్రేకులు వేస్తూ ఉండడంతో ప్రమాదాలకు కారణం అవుతుంది.కావున పోలీస్ శాఖ ఆయా పంచాయతీల్లో సచివాలయాల ద్వారా రైతులకు, రైతుకూలీలకు చైతన్య సభలు ఏర్పాటు చేసి రైతులకు చైతన్యపరిస్తే భవిష్యత్తులో ప్రమాదాలు నివారించవచ్చునని పలువురు భావిస్తున్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**కోటబొమ్మాళి, నవంబర్ 27 ప్రభాతవార్త :**
మండలంలోని నారాయణవలస పంచాయతీ చిన్నతుంబయ్యపేట గ్రామంలో ఇటీవల పలువురు మృతి చెందిన నేపథ్యంలో వారి కుటుంబాలను టీడీపీ నాయకులు శనివారం పరామర్శించారు. ఈ మేరకు మాజీ సర్పంచ్ పల్లి సూర్యనారాయణ మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను గంగరాపు నారాయణ తల్లి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, కింజరాపు అచ్చెన్నాయుడు (న్యాయవాది), మాజీ సర్పంచ్‌లు గుండ లక్ష్మణరావు, పైల తవిటయ్య, శిమ్మ నారాయణ రావులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## డాక్టర్ రమేష్ సంతాపసభలో పాల్గొన్న మంత్రి



**పలాస, నవంబర్ 27 ప్రభాతవార్త :**
ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందిన పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మడే రమేష్ ఆత్మకు శాంతి కలగాలని ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డాక్టర్ రమేష్‌తో తనకున్న 25 ఏళ్ల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఒక స్నేహితుడిగా, ఒక సహాయకుడిగా, ఒక మార్గదర్శిగా డాక్టర్ రమేష్ నుంచి ఎన్నో నేర్చుకున్నానని, నిబద్ధతకు నిదర్శనం డాక్టర్ రమేష్ అని తెలిపారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వస్త్రదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ బల్ల గిరిబాబు, పలాస ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, డబ్బీరు భవానీ శంకర్, ఐఎంఎ ప్రెసిడెంట్, డాక్టర్ మల్లీశ్వరరావు, కళింగ వైశ్య కార్పోరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, మందస మండలం ఎంఎకౌన్సిలర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
సోమవారం, 28 నవంబర్ 2022

### కళింగ కోమటి సంక్షేమ సంఘం
## వనభోజన వేడుకల్లో పాల్గొన్న మంత్రి



**పలాస, నవంబర్ 27 ప్రభాతవార్త :**
శ్రీకన్యకాపరమేశ్వరి కళింగ కోమటి సంక్షేమ సంఘం వన భోజన మహోత్సవ వేడుకల్లో రాష్ట్ర పశు సంవర్ధక పాడిపరిశ్రమ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సతీ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వారి సతీమణి శ్రీదేవితో కలిసి హాజరు కావడం చాలా ఆనందంగా ఉందని, ప్రపంచానికి ఉద్దాన జీడిపప్పును పరిచయం చేసిన పలాస వైశ్యులను కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కుటుంబ వ్యవస్థ, సామాజిక వ్యవస్థ అనే గొప్ప విధానాలకు ఆదర్శంగా మన పలాస వైద్యులు ఉండడం నిజంగా గొప్ప విషయమని మంత్రి తెలిపారు. వైశ్య సోదరులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ప్రభుత్వం తరపున పరిష్కారం చేయడానికి ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని మంత్రి తెలిపారు. అలాగే మంత్రి సతీమణి శ్రీదేవి మాట్లాడుతూ ఇటువంటి గొప్ప కార్యక్రమంలో మా కుటుంబాన్ని భాగస్వామయ్య చేయడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు.

### అల్తి మారుమూల గిరిజన గ్రామాల్లో
## 'సిరిపురం' విస్తృత పర్యటన



**కొత్తూరు, నవంబర్ 27 ప్రభాతవార్త :**
మండలంలోని పాతపట్నం-కొత్తూరు సరిహద్దు అల్తి గిరిజన పంచాయతీ పరిధిలోని రెల్లిగుడ్డి దిగువరాయి గూడ, గొక్కురుగూడ, చీడిగూడ, జన్ని గూడ ఇప్పగూడ, రేంగూడ, తామరగూడ,నాయుడు గూడ తదితర గ్రామాల్లో ఆదివారం ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికుడు విషయ పరిజ్ఞాని సిరిపురం తేజేశ్వరరావు ఇంటింటికి సరిపురం కార్యక్రమంలో భాగంగా విస్తృత పర్యటనలు జరిపారు. ఈ మేరకు ఆయన ఇప్పగూడ గ్రామంలో పలువురు గిరిజన మహిళలతో కలిసి ప్రత్యక్ష రాజకీయాల్లో తన రాకకు గల కరాణాలను తెలియజేశారు. ప్రధానంగా నియోజకవర్గ సమగ్రాభివృద్ధే తన లక్ష్యమన్నారు. అలాగే స్థానికుడే రావాలి స్థానికుడే కావాలి అన్న నినాదాన్ని మీరంతా బలపర్చాలని ఆయన గిరిజన మహిళల వద్ద వేడుకున్నారు. రానున్న ఎన్నికల్లో మీరంగా మద్దతు పలికి అసెంబ్లీకి పంపిస్తే గిరిజన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి బాటలు వేస్తానన్నారు. కార్యక్రమంలో దారపు గోవిందనాయుడు, భాస్కరరావు, పడాల షన్ముఖరావు, పడాల తిరుపతిరావు, మామిడి మోహనరావు, పడాల రాజారావు, సిరిపురం యువసేన గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి



**వీరఘట్టం, నవంబర్ 27 ప్రభాతవార్త :**
డిసెంబర్ 4, 5 తేదీల్లో సిఐటియు పార్వతీపురం మన్యం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం వీరఘట్టం మండల కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దావాల రమణారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ విధానాలు పేరు ఏదైనా కార్మికులు, ఉద్యోగులు కష్టజీవులపై దాడి దోపిడీ, ఈ విధానాల పుణ్యమా అని జిల్లాలో షుగర్ ఫ్యాక్టరీ జూట్ చిన్నా చితక పరిశ్రమలు మూత పడ్డాయి. ఫలితంగా 20వేల మందికి ఉపాధి పోయింది. వీటన్నింటికీ కారణం ఈ ప్రభుత్వ విధానాలే. వీటికి తోడు సిఎం జగన్మోహన్‌రెడ్డి తీసుకు వచ్చిన ఇసుక విధానంతో పాటు నిర్మాణ రంగానికి అవసరమైన ధరలు విపరీతంగా పెరగడంతో జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా సుమారు 50వేల మంది భవన నిర్మాణ కార్మికులకు పని లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఆశా, అంగన్వాడీ ఎండిఎం, వెలుగు తదితరస్కీం వర్కర్లతో ప్రభుత్వం వారిని కార్మికులుగా మాత్రం గుర్తించడం లేదు. స్కీం వర్కర్లకు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా కట్టు బానిసలుగా చేస్తున్నారు. కార్మిక వర్గం విముక్తికి ఐక్య పోరాటమే శరణ్యం ఈ నేపథ్యంలో రాబో యేకాలంలో మన జిల్లాలో కార్మికులు, ఉద్యోగులు, కర్షకులు సమస్యలు పరిష్కారం కోసం ప్రజలపై భారాలు మోపే పాలకుల విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలను నిర్వహించవల్సిన అవసరం ఉంది. ఈ అంశాలపై ఈ మహాసభలో చర్చించి భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను రూపొందించడం జరుగుతుందని అన్నారు. అన్ని వర్గాలవారు మహాసభల జయప్రదానికి సహకారం అందించవల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం సిఐటియు వీరఘట్టం మండలం సమన్వయ కమిటీ అధ్యక్షులుగా సిహెచ్ భాగ్యలక్ష్మి, కార్యదర్శి ఎన్.ప్రసాదరావు, కార్యవర్గ సభ్యులుగా పి.స్వర్ణలత, కె.హైమావతి, యు.గౌరమ్మ, ఎల్.దేవమని, ఆర్.భవాని, వి.వెంకటమ్మ, పి.ప్రసాద్, వై.ప్రసాద్, బి.వాసుదేవరావు తదితరులని సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

### కర్లెమ్మ, నేతాజీనగర్ కాలనీల్లో
## 'సిరిపురం' ముమ్మర పరామర్శలు



**కొత్తూరు, నవంబర్ 27 ప్రభాతవార్త :**
మండల కేంద్రానికి ఆనుకుని ఉన్న కర్లెమ్మ పంచాయతీ పరిధిలోని నేతాజీనగర్ కాలనీ, కర్లెమ్మలో ఆదివారం రానున్న ఎన్నికల్లో పోటీదారు సిరిపురం తేజేశ్వరరావు ముమ్మరంగా పర్యటించారు. ఈ మేరకు సిరిపురం తేజేశ్వరరావు కర్లెమ్మ ఎంపిటిసి వడ్డి గౌరీకుమార్ కుమార్తె ఓణీల పండగకు తీరిక లేని కారణంతో హాజరు కాలేకపోయారు. ఆదివారం సిరిపురం కర్లెమ్మ ఎంపిటిసి వి.గౌరీకుమార్ స్వగృహం వద్ద తన అనుచరులతో కలిసి ఎంపిటిసి కుమార్తెను ఆశీర్వదించారు. అనంతరం వ్యవసాయ సహాయ జిల్లా కమిటీ సభ్యులు లోతుగెడ్డ తిరుపతిరావు కుమారుడు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న సరిపురం తేజేశ్వరరావు లోతుగెడ్డ తిరుపతిరావును కలిసి జరిగిన విషయం పట్ల చింతించి తిరుపతిరావు కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కార్యక్రమంలో సిరిపురం తేజేశ్వరరావుతో పాటు తన అనుచరులు కూడా పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
సోమవారం, 28 నవంబర్ 2022

## గిరిజన బాలికల వసతి గృహానికి రక్షణ కరువు



**శృంగవరపుకోట, నవంబర్ 27 ప్రభాతవార్త :**

ఎస్.కోటలోని పుణ్యగిరి రహదారిలో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంకు రక్షణ కరువైంది. ఈ వసతి గృహం ఏర్పాటు చేసి దాదాపు అయిదు సంవత్సరాలు కావస్తోంది. ఆ నాటి నుంచి ఇప్పటి వరకు వసతి గృహంకు మెయిన్ గేటు చుట్టూ ప్రహారీ గోడ నిర్మించకపోవడం గమనార్హం. మెయిన్‌గేట్, ప్రహారీ గోడ లేకపోవడంతో వసతి గృహం ఆవరణ అంధకారంగా తయారైంది. వసతి గృహం ఆవరణలో రోజు గొర్రెలు, మేకలు, పశువులు మందలు దర్శనమిస్తున్నాయి. అలాగే వసతి గృహం సమీపంలో కొందరు మద్యం బాబులు రాత్రి వేళల్లో అసంఘటిత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. దీంతో వసతి గృహం రక్షణకు ముప్పువాటిల్లే ప్రమాదం లేకపోలేదు. ఈ వసతి గృహంలో సుమారు 260 మందికి పైగా గిరిజన బాలికలు ఉన్నట్లు తెలుస్తుంది. అయితే కేవలం 20 మంది ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పక్కగా ప్రహారీగోడ ఉంది గాని 260 మందికి పైగా బాలికలు ఉంటున్న వసతి గృహంకు పక్క ప్రహారీగోడ ఏర్పాటు చేయకపోవడం మరి సంబంధిత అధికారుల నిర్లక్ష్య వైఖరి ఏ మేరకు ఉందో తెలుస్తోంది. ఏదిఏమైనా వసతి గృహంలో బాలికల రక్షణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయమై వసతి గృహం వార్డెన్ కుసుమ దృష్టికి తీసుకెళ్ళగా, ప్రహారీగోడ ఏర్పాటు విషయమై సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళామని అలాగే వసతి గృహం సమీపంలో మద్యంబాబులు సంచరిస్తున్న విషయాన్ని కూడా పోలీసుల దృష్టికి తీసుకెళ్ళామన్నారు. మరి ఇప్పటికైనా అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో చూడాల్సిందే.

## చేపల వ్యర్థాలు పంటకు ఎంతో బలం



**పాచిపెంట, నవంబర్ 27 ప్రభాతవార్త :**

వృధాగా పారవేసిన చేపల వ్యర్థాలతో ఎంతో బలవర్ధకమైన పంటలకు అందించే పోషకాన్ని తయారు చేయవచ్చని ప్రకృతి వ్యవసాయ రీజనల్ ట్రైనింగ్ ఆఫీసర హేమసుందర్ అన్నారు కేసలి గ్రామంలో ఆదివారం ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పర్యవేక్షించి ఆయన మాట్లాడుతూ రైతులందరూ అతి తక్కువ ఖర్చుతో పంటలకు ఉపయోగపడే పోషకాలను చేపల వ్యర్థాలతో తయారు చేసుకోవచ్చని పది కేజీల చేపల వ్యర్థాలను సమీకరించి దానికి రెండు, మూడు కేజీల బెల్లం కలిపి ప్రతిరోజు ఉదయం సాయంత్రం కలుపుతూ పది రోజుల తరువాత ఐదు లీటర్ల మూత్రంలో కలుపుకుని వడగట్టి ఒక లీటరు నీటికి ఐదు మిల్లి లీటర్ల ద్రావణాన్ని కలిపి పిచికారి చేసుకుంటే పంటలు ఎంతో ఆరోగ్యవంతంగా ఎదుగుతాయని అన్నారు. మార్కెట్లో దొరికే రసాయన గ్రోత్ ప్రమోటర్లు లీటరు ఐదు వేల నుంచి పది వేల రూపాయలు ఖరీదు ఉంటాయని కేవలం వంద రూపాయల ఖర్చుతో తమ ఇంటి వద్ద రైతులు తయారు చేసుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం పత్తి పంట ఫిబ్రవరి వరకు కొనసాగించే రైతులకు ఇది ఎంతో మేలైనదని అలాగే ఒకసారి పుల్లటి మజ్జిగ పిచికారి చేసి అనంతరం మీనామృతాన్ని పిచికారీ చేస్తే పూత బాగా వస్తుందని తెలిపారు. దీనివలన అతి తక్కువ ఖర్చుతో బలవర్ధకమైన పోషకాలను తయారు చేయడమే కాకుండా పర్యావరణాన్ని కూడా కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం పొంగాకు పంటలో పిచికారికి జిల్లేడు కషాయాన్ని రైతులతో తయారు చేయించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు మెట్టా రయిజం ద్రావణాన్ని రసం పీల్చే పురుగుల నివారణకు బవేరియా ద్రావణాన్ని పంటపై పిచికారి చేయించారు. అనంతరం రబీ సీజన్లో మొక్కజొన్నలో అంతర పంటలు వినూత్నమైన గులి రాగి పద్ధతిపై రైతులు ఒక అవగామన కల్పించాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు, ప్రకృతి వైద్య సిబ్బంది సురేష్, విజయ్, మోహనరావు రైతులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులకు ధాన్యం కొనుగోలుపై అవగాహన సదస్సు

**గంట్యాడ, నవంబర్ 27 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన గంట్యాడ ఎంపిడిఒ కార్యాలయంలో నేడు ప్రజాప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు ధాన్యం కొనుగోలుపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి తహాశీల్దార్ స్వర్ణకుమార్ తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి సమావేశం ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు రైతుభరోసా కేంద్రం సిబ్బంది పాల్గొంటారని ప్రజాప్రతినిధులు పాల్గొని ధాన్యం కొనుగోలు అంశంపై సమస్యలు ఉంటే చర్చించాలని ఆయన తెలిపారు.

## ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు



**పాచిపెంట, నవంబర్ 27 ప్రభాతవార్త :**

మానవ సేవే మాధవ సేవ అనే మాటను సార్థకం చేసిన విశాఖ వాసి. సత్యసాయి జన్మదిన సందర్భంగా మండలంలో మారు మూల ఏజెన్సీ గిరిజన గ్రామీణ గ్రామంలో ఆదివారం అన్న సమారాధన లతో పాటు బట్టలు నిత్యావసర సరుకులు జడ్పీ వైస్ చైర్మన్ కొర్రజన్ని సింహాచలం చేతుల మీదుగా పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరంగి, తుమ్మరాపల్లి, గుమ్మడి మిలియా, కంచూరు, పంచాయతీలకు చెందిన 200 మంది గిరిజనులకు 20 కేజీలు బియ్యం కేజీ నూనె పప్పు దినసులు, దుప్పటి, చీర, లుంగి, తువ్వాలు చొప్పున ఒక్కొక్కరికి అందజేయడం ఆనందాయకమని జిల్లా వైస్ చైర్మన్ అన్నారు. ప్రతియేట సత్యసాయి జన్మదినోత్సవం సందర్భంగా మారుమూల గిరిజన ప్రాంతాలకు వెళ్ళి సహయం చేయడమని ఆయన అన్నారు. విశాఖపట్నం నుంచి కొండమోసూరు రావడానికి చాలా కష్టతరమైనప్పటికీ గ్రామాన్ని చేరుకుని గ్రామస్తులకు తమవంతు సహయ సహకారాలు అందించడం నిరుపేదల అదృష్టమని ఆయన అన్నారు.

## నేడు భగవద్గీత జయంతి సప్తాహం



**గరివిడి, నవంబర్ 27 ప్రభాతవార్త :**

స్థానిక బ్రహ్మ విద్యా కుటీరంలో శ్రీమద్భగవద్గీత జయంతి సప్తాహం ఈ నెల 28 నుంచి డిసెంబర్ 4 వరకు వారం రోజుల పాటు నిర్వహిస్తుననట్లు శ్రీబ్రహ్మ విద్యాకుటీరం వ్యవస్థాపకులు మోక్షాణ్వేషి వాకాడ జయలక్ష్మి తెలిపారు. శ్రీ మద్భవద్గీత జయంతిని పురస్కరించుకుని బ్రహ్మ విద్యా కుటీరంలో వారం రోజులు పాటు వివిధ పీఠాధిపుతులు ఆద్యాత్మిక ప్రవచనాలు చేస్తారని ఆమె తెలిపారు. 28న శ్రీ ఆత్మానదగిరి మధుర వాహక్కులు, జీవితం -భగవద్గీత, ఈశావాస్య ఉపనిషత్తులపై శ్రీవశిష్టాశ్రమ శ్రీలలితాపీఠ వ్యవస్థాపక పీఠాధిపతులు స్వరూపనందగిరి ప్రవచనాలు, డిసెంబర్ 4న నిత్యత్సప్తా నంద సరస్వతి (పుణ్యగిరి)పర్యవేక్షణలో గీతాపారాయణం జరుగుతుందని ఆమె తెలిపారు. భగవద్గీతకు సంబంధించిన 108 శ్లోకాలను గాన గంధర్వుడు శరత్‌చంద్ర డిసెంబర్ 4న ఆలాపిస్తారని పలువురు పీఠాధిపతులు, వేదపండితులు పాల్గొనే భగవద్గీత జయంతి సప్తాహ కార్యక్రమంలో భక్తజనావళి పాల్గొని ఆద్యాత్మికతత్వంతో తరించాలని, ప్రవచనాలు విని భక్తి తత్వంతో పునీతులవ్వాలని జయలక్ష్మి కోరారు.

## సమాజంలో మార్పుకు యువత కృషి చేయాలి

### - డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి







**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 27 ప్రభాతవార్త :**

సమాజంలో మార్పుకోసం యువతకు దిశ నిర్దేశం కోసం కృషిచేస్తున్న స్పందన ఈద ఇంటర్నేషనల్ పౌండేషన్ సేవలు అభినందనీయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఆదివారం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో స్పందన ఈద ఇంటర్నేషనల్ పౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన టీచర్స్ రిలేషన్స్‌షిప్ ఇన్ ఎడ్యుకేటింగ్ ఫర్ నేషనల్ డెవలప్‌మెంటు కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో పాటు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరభద్రస్వామి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను గుర్తించి తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. మహిళల రక్షణ, సాంఘిక నేరాలను అదుపు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందన్నారు. అయితే ప్రస్తుత సమా జంలో అత్యంత వేగంగా విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానమైన ఇంటర్నెట్ చిన్న పిల్లలను, యువతను అత్యంత ప్రభావవంతం చేస్తోందన్నారు. ఆధునిక సాంకేతికత సమాజహితం కోసం ఎంత ఉపయోగపడుతుందో, అంతే దుష్ప్రభావాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ కుటుంబ పరిధిలో స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌ట్యాప్, ఇంటర్‌నెట్ వంటి సాంకేతికతను వినియోగించడంలో నియంత్రణ లేకపోవడంతో పిల్లలు, యువత పక్కదారి పట్టే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. కుటుంబంలో సభ్యులందరి మధ్య స్నేహ పూరిత వాతావరణం, అప్యాయత అనురాగాలు ఉన్నప్పుడే సత్ప్రవర్తనతో పిల్లలు మెలుగుతారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంక్షేమమే పరమావధిగా సీఎం జగన్ పాలన

### - డిప్యూటీ సీఎం రాజన్నదొర



**సాలూరు, నవంబర్ 27 ప్రభాతవార్త :**

వైఎస్సార్ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని, నన్ను ఆశీర్వదించాలని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం రాజన్నదొర కోరారు. ఆదివారం ఉదయం గడపగడపకు కార్యక్రమంలో భాగంగా 25వార్డు బంగారమ్మ పేట కౌన్సిలర్ సింగారపు ఈశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేవో అని ఆరా తీశారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని, పేదల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రతి పేదవాడు సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు సిఎం జగన్ ఇల్లు పట్టాలు పంపిణీ చేశారని అవి నిర్మాణం జిరిపి సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్ హెచ్.శంకరరావు, వైస్ చైర్మన్లు జరజాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, జరజాపు సూరిబాబు, మాదవరావు, గిరిరఘు, వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**వసతి గృహాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి :**

బంగారమ్మపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం రాజన్నదొర అక్కడ ఉన్న సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ బాలుర పోస్టుమెట్రిక్ వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ అమలు తీరును వసతి గృహ వార్డెన్‌ని అడిగి తెలుసుకున్నారు.

## అలుగోలు పాఠశాలలో ఘనంగా పూర్వవిద్యార్థుల కలయిక





**నెల్లిమర్ల, నవంబరు 27 ప్రభాతవార్త :**

వారంతా సరిగ్గా 39 సంవత్సరాల క్రితం అలుగోలు ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేశారు. అంతకు ముందు సుమారు పదేళ్ల పాటు ప్రాధమక, ఉన్నత పాఠశాల విద్యను కలిసి అభ్యసించారు. ఆ తర్వాత కళాశాల విద్య కోసం విడిపోయి, ఉద్యోగాల్లో స్థిరపడి రాష్ట్ర , రాష్ట్రేతర ప్రాంతాల్లో కుటుంబాలతో స్థిరపడ్డారు. మళ్లీ వారంతా ఆదివారం అదే అలుగోలు ఉన్నత పాఠశాలలో కలిశారు. వారి బాల్య జీవితం, పాఠశాల విద్యలో గడిపిన కాలం గుర్తుకు తెచ్చుకున్నారు.39 సంవత్సరాల తర్వాత వారంతా తమ పూర్వ పాఠశాలలో కలియడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.ఒకరి నొకరు చూసుకుని మురిసిపోయారు.ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. అలనాటి సంఘటనలు గుర్తు చేసుకున్నారు. అప్పటి మాస్టార్లను కూడా గుర్తు చేసుకుని వారిని ఈ అపూర్వ కలయికకు ఆహ్వానించారు. అలుగోలు ఉన్నత పాఠశాలలో ఆదివారం ఈ 1982-83 పదో తరగతి విద్యార్థుల బ్యాచ్ అపూర్వ కలయిక కార్యక్రమం ఉల్లాసంగా , ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన అప్పటి ఉపాధ్యాయులు చందక సూర్యనారాయణ,నీలురోతు సూర్యనారాయణ,పట్నాల ఈశ్వరరావు, బందారు సత్యనారాయణ లను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి వారికి జ్ఞాపికలను అందజేశారు. ఇదే బ్యాచ్‌లో అప్పటి విద్యార్థి అయిన డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ ఈ కార్యక్రమానికి కీలక పాత్ర పోషించారు. ఆయన చేతుల మీదుగానే ఉపాధ్యాయులకు సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంతాలు అయిన సికింద్రాబాద్,బెంగళూరు, విజయవాడ, రాయగడ తదితర ప్రాంతాల నుంచి కూడా ఈ బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు హాజరు కావడం విశేషం. ఈ కార్యక్రమంలో చనమల్లు వెంకటరమణ,రేగాన శ్రీనివాసరావులతో పాటు రెల్లి అప్పలస్వామి, కుసుమంచి శ్రీనివాస్, కర్రోతు అప్పలనాయుడు, చందక అప్పలనాయుడు, జమ్ము వెంకటరమణ, పూర్వ విద్యార్థులు హాజరయ్యాయి. వీరి ఆహ్వానం మేరకు పలువురు సీనియర్ ,పలువురు జూనియర్ విద్యార్థులు సైతం ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

## విద్యార్థులు సేవా భావాన్ని అలవరుచుకోవాలి





**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 27 ప్రభాతవార్త :**

విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. వరల్డ్‌మిషన్ సొసైటీ చర్చ్‌ఆఫ్ గాడ్ ఆధ్వర్యంలో నగరంలోని కోట వెనుక ప్రాంతంలో కందకంలో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సేవాభావాన్ని కూడా అలవరుచుకున్నప్పుడే మంచి సమాజాన్ని నిర్మించుకోవచ్చన్నారు. నగరాన్ని అభివృద్ధి చేసేందుకు పార్కులను సంరక్షించేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అనేక చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా నగరాన్ని కార్పొరేషన్ స్థాయికి తగినట్లుగా, ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి రమేష్, డేవిడ్, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహుతులను ఆకట్టుకున్న స్వరాభిషేకం





**విజయనగరం (ప్రభాత వార్త) :**

గురు నారాయణ కళాపీఠం ద్వారా సంగీత జీవనదిలో విజయనగరంలో మరిన్ని ఆణిముత్యాలను వెలికి తీయడంలో భాగంగా ఆదివారం ఆడిటోరియంలో స్వర సామ్రాట్ డాక్టర్ సాలూరు రాజేశ్వరరావు, గాన గంధర్వుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు శత జయంతి మహోత్సవవంలో భాగంగా నిర్వహించిన స్వరాభిషేకం ప్రేక్షకులను, కళాభిమానులను ఆకట్టుకుంది. స్వరాభిషేకం కార్యక్రమాన్ని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల వీరభద్రస్వామి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రముఖ సినీ సంగీత నేపథ్య గాయకులు బి.ఎ.నారాయణ నేతృత్వంలో జరిగిన స్వరాభిషేకం కార్యక్రమం ఆహుతులను ఆకట్టుకుంది. రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణలు విశిష్ట అతిథులుగా విచ్చేసి స్వరాభిషేకం కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో డోల మన్మధకుమార్, ఉప్పు ప్రకాష్, పి.వి.నరసింహరాజు, ఎఎంసి చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.గోపాల్‌రావు, డాక్టర్ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## 29న జిల్లాలో గృహ నిర్మాణ మంత్రి జోగి రమేష్ పర్యటన



**విజయనగరం (ప్రభాత వార్త) :**

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఈనెల 29న జిల్లాలో పర్యటించనున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో గృహ నిర్మాణ ప్రగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి తెలుసుకోవడంలో భాగంగా మంగళవారం జిల్లాకు వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి తెలిపారు. నవరత్నాలు- పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో చేపట్టిన జగనన్న ఇళ్ల కాలనీల నిర్మాణ ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి తెలుసుకోవడం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో గృహ నిర్మాణ ప్రగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం తదితర కార్యక్రమాల్లో పాల్గొంటారు. మంత్రి జోగి రమేష్ 29వ తేదీ మధ్యాహ్నం 1.30 గంటలకు గుంకలాంలో జగనన్న కాలనీని సందర్శించి గృహ నిర్మాణ ప్రగతిని పరిశీలిస్తారు. మధ్యాహ్నం 3.30 గంటలకు కలెక్టర్ కార్యాలయం ఆడిటోరియంలో విజయనగరం, మన్యం జిల్లాకు చెందిన గృహ నిర్మాణశాఖ, రెవెన్యూ, పంచాయితీరాజ్, ప్రజారోగ్య ఇంజనీరింగ్, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులతో సమీక్షించనున్నారు. సాయంత్రం 6.30 గంటలకు విశాఖపట్నం బయలుదేరి వెళ్లనున్నారు.

## పొడిచెత్త రీసైక్లింగ్‌ను ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్





**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 27 ప్రభాతవార్త :**

నగరంలో సేకరించిన పొడిచెత్తను రీసైక్లింగ్ చేసే ప్రక్రియను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించారు. స్థానిక రింగ్‌రోడ్డులో ఉన్న డంపింగ్‌యార్డ్ వద్ద రీసైక్లింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. హెచ్.ఆర్. ఎన్.వి.ఆర్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ఈ విధానాన్ని నిర్వహిస్తుంది. తనకు రాజమండ్రి వంటి నగరాలతో పాటు విజయనగరంలో కూడా తరహా విధానాన్ని చేపట్టేందుకు ఎన్.వి.ఆర్.సంస్థ ముందుకు వచ్చింది. ఈ విధానం ద్వారా నగరంలో సేకరించిన తడిచెత్త, పొడిచెత్తను వర్గీకరించడంతో పాటు పొడిచెత్తను రీసైక్లింగ్ చేసి మళ్ళీ వినియోగంలోకి తెచ్చే నూతన విధానాన్ని అవలంభించనున్నది. తడిచెత్తను గుణుపూరుపేటలో ఉన్న డంపింగ్‌యార్డ్ వద్ద సేంద్రీయఎరువుగా తయారు చేసే విధానం చేపడతారు. దీంతో నగరంలో సేకరించిన చెత్తంతా గుణుపూరుపేట డంపింగ్‌యార్డ్‌కు చేరకుండా దాసన్నపేట రింగ్‌రోడ్డు వద్ద కొంతమేరకు రీసైక్లింగ్ చేసేందుకు ఎన్.వి.ఆర్ సంస్థ చర్యలు చేపడుతుంది. ఈ విధానం వలన సత్ఫలితాలు వచ్చే అవకాశం ఉందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు, ఎన్.వి.ఆర్.మేనేజింగ్ డైరెక్టర్ డి.వి.కె.రాజు, మార్కెటింగ్ డైరెక్టర్ మోహనరావు, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.వి.ఎస్. సత్యనారాయణ, ఎన్విరాల్‌మెంటు ఇంజనీరు సి.హెచ్.వెంకటరమణ పాల్గొన్నారు.

## నేడు మధుపాడలో గడపగడపకు మన ప్రభుత్వం



**గజపతినగరం, నవంబర్ 27 ప్రభాతవార్త :**

మండలంలోని మధుపాడ గ్రామంలో ఈ నెల 28వతేదీ మధ్యాహ్నం మూడు గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని జడ్పీ టీసీ గార తవుడు ఆదివారం విలే కర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.





శృంగవరపుకోట నియోజకవర్గం, వేపాడ మండలంలోని పి.కె.ఆర్.పురంలో రొంగలి చారిటబుల్ ట్రస్టు చైర్మన్, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం బంధువులు, ఆత్మీయులను కలిశారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎన్.నాయుడు, రామారావు, త్రినాధ్, గోవింద్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. శృంగవరపుకోట (ప్రభాత వార్త)

